




Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్








సోమవారం, 22 జూలై 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 45 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


## డిప్యూటీ స్పీకర్ పదవి మాకు ఇవ్వాల్సిందే

**అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షం డిమాండ్**
**రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం**

బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్లమెంట్‌లో చేపట్టాల్సిన కార్యాచరణ గురించి చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో ప్రతిపక్ష పార్టీల నేతలు తమ డిమాండ్లను వినిపించారు. పార్లమెంట్ వేదికగా తమ గొంతు వినిపించేందుకు మిగతా 2లో..



## ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి..

**ఎగువన కురిసిన భారీ వర్షాలకు వరదలు**

- గోదావరిలో పెరుగుతున్న ప్రవాహం
- బ్యారేజీ చేరుతోన్న 13,634 క్యూసెక్కుల వరద
- 12,325 క్యూసెక్కుల నీటి విడుదల
- చిగురుటాకులా వణుకుతున్న ఏజెన్సీ ప్రాంతాలు
- రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాలకు పైగా పంట నష్టం
- శబరి నదికి భారీగా వరద
- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- చింతూరులో పోటెత్తిన వరద..
- ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ మధ్య నిలిచిన రాకపోకలు..!
- కోనసీమ జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు



విజయవాడలో ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి ఎక్కువగా ఉంది. ప్రకాశం బ్యారేజీకి 13,634 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రకాశం బ్యారేజీ 17 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి సముద్రంలోకి 12,325 క్యూసెక్కుల నీటిన విడుదల చేస్తున్నారు. కాలువల ద్వారా మరో 1,309క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీ నీటిమట్టం 12 అడుగులుగా ఉంది. భారీ వర్షాల కారణంగా గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. పోలవరం మిగతా 2లో..




# సభాసమరానికి వేళయింది

## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**ఏపీలో సభాసమరానికి వేళయింది. నేటి నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలు.. అయిదు రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ గడువు ఈ నెలాఖరుతో పూర్తవుతుంది. దీంతో మరో మూడు నెలలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అయితే దీనిపై ప్రభుత్వం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. గవర్నర్ ప్రసంగంతో తొలిరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో చర్చిస్తారు.**

### 5 రోజులపాటు సాగనున్న సమావేశాలు

- నెలాఖరుతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ గడువు పూర్తి
- మూడు నెలలకు బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం
- అక్టోబర్‌లో పూర్తి స్థాయి బడ్జెట్ పై కసరత్తు
- 23న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లు!!
- వైసీపీని ఇరుకున పెట్టేందుకు టీడీపీ వ్యూహాలు
- జగన్ హయాంలో ఆర్థిక దోపిడికి వ్యూహం!!
- అసెంబ్లీలో ప్రభుత్వానికి జగన్ కౌంటర్ ఇవ్వగలరా!
- ఎన్నికల హామీలపై సభలో ప్రశ్నిస్తామన్న వైసీపీ
- అసెంబ్లీలో తొలిసారిగా కూటమి ప్రభుత్వాన్ని ఢీకొట్టనున్న వైసీపీ
- దాడులపై అసెంబ్లీ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న జగన్

**నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం**
**ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయనున్న సీఎం**
2లో

ఏపీలో నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నేటి నుంచి 5 రోజుల పాటు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ నెలాఖరుతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌గడువు పూర్తి కానున్నందున మరో మూడు నెలలకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన బీఏసీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నారు. 23న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అధికార టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముందుగా ఉదయం 8.30 గంటలకు వెంకటపాలెంలో మిగతా 4లో..

## జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు
- బాధితులకు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు
- శాంతిభద్రతలపై అసెంబ్లీలో చర్చించే దమ్ముందా?

**ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత**



అమరావతి (సూర్య వాస్తవం): మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. అక్కసుతోనే జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. వినుకొండలో జరిగిన వ్యక్తిగత హత్యపై జగన్ మిగతా 2లో..

## కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ కలకలం

**వైరస్ సోకిన 14 ఏళ్ల బాలుడు గుండెపోటుతో మృతి**
**కేంద్రం అప్రమత్తం.. కేరళకు వైద్య బృందం**



కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ మరోసారి కలకలం రేపుతోంది. మలప్పురం జిల్లాకు చెందిన 14 ఏళ్ల బాలుడికి ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయింది. ఆదివారం చికిత్స పొందతూ బాలుడు మరణించినట్లు కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ తెలిపారు. ఆదివారం ఉదయం 10.50 గంటలకు బాలుడికి తీవ్రమైన గుండెపోటు వచ్చిందని, మిగతా 3లో..

## ఢిల్లీలో నిరసన తెలుపుదాం..

**చంద్రబాబు ప్రభుత్వ దారుణాలను దేశ ప్రజలకు తెలుపుదాం**
**వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**

అమరావతి (సూర్య వాస్తవం): ప్రజలందరికీ మనం కలిసి అండగా నిలబడతాం రాష్ట్రంలో జరుగుతున్న దాడులను అరికడదాం ఏ ఒక్క కార్యకర్తకు గాని పార్టీ నాయకులకు కానీ ప్రజలకు గాని అన్యాయం జరిగితే సహించకుండా న్యాయపోరాటం చేద్దాం వారికి అండగా నిలబడదాం. వైసీపీ ఎంపీలతో పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం ముగిసింది.. దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ఎంపీ లకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ, శాంతి భద్రతల విషయంలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని చెప్పారు. వినుకొండలో జరిగిన హత్యను చూస్తే.. ఏపీ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఈ హత్య అని చెప్పారు. తన సొంత పార్లమెంట్ నియోజక వర్గం, తన తండ్రి పెద్దిరెడ్డి శాసన సభ నియోజక వర్గంలో ఎంపీ మిథున్ రెడ్డిపై దాడులు చేశారని జగన్ తెలిపారు. పోలీసులతో ముందే ప్లాన్ చేసి దాడులు చేశారని చెప్పారు. ఏపీలో రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలుపుతామని చెప్పారు.



## రేపటి నుంచి అసెంబ్లీ..

**3 నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్?**

అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం): రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రోజులు జరిగే ఈ సమావేశాల్లో 3 నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. రేపు ఉ. 10 గంటలకు గవర్నర్ శాసనసభ, మిగతా 2లో..




## అక్రమాలు బట్టబయలు!!

- గ్రామీణ, పట్టణాభివృద్ధి నిధుల దారిమళ్లింపు
- గత వైకాపా ప్రభుత్వం నిధుల దుర్వినియోగం!!
- కేంద్ర ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించిన గత ప్రభుత్వం!
- స్థానిక సంస్థల్లో నిలిచిపోయిన పట్టణాభివృద్ధి పనులు
- పెండింగ్ బిల్లులు, పథకాల బకాయిలపై అధికారులు ఆరా

**కేంద్ర ప్రభుత్వం గత ఐదేళ్లలో గ్రామీణ, పట్టణాభివృద్ధికి ఇచ్చిన నిధులను గత వైకాపా ప్రభుత్వం దారి మళ్లించింది. కేంద్రం తన వాటాగా వివిధ పథకాలకు విడుదల చేసిన మొత్తాలను నియమాలకు విరుద్ధంగా జగన్ ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించింది. ఫలితంగా వైసీపీ హయాంలో ప్రారంభించిన వివిధ ప్రాజెక్టుల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఈ పనులు పూర్తి చేయించడం టిడిపి ప్రభుత్వానికి సవాలుగా మారింది. స్థానిక సంస్థల్లో నిలిచిపోయిన పట్టణాభివృద్ధి పనులు పూర్తి చేయాలంటే రూ.5,192 కోట్లు అవసరమవుతాయి. మరోవైపు గ్రామీణాభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు పూర్తికి మరో రూ.5,500 కోట్లు కావాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు గత బుధవారం ఢిల్లీ టిడిపి ఎంపీలతో సమావేశమైన సమయంలో కేంద్ర పథకాల కోసం కేంద్రం ఇచ్చిన నిధులను వైసీపీ ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా మళ్లించిన విషయాన్ని ప్రస్తావించారు.**

అమరావతి (సూర్య వాస్తవం): ఇప్పటికే ఇచ్చిన నిధులకు కేంద్రం యూసీలు అడుగుతోందని.. జగన్ ప్రభుత్వ నిర్వాకంతో కొత్త రుణాలు తీసుకోవాలంటే నిబంధనలు అడ్డొస్తున్నాయని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి పథకాల కేంద్ర నిధులను పూర్తిగా మళ్లించి జగన్ ప్రభుత్వం ఖాతాలు ఖాళీ చేసిందని గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఇంతకుముందు ఆవేదన వ్యక్తం చేసిన విషయం విదితమే. పట్టణ ప్రాజెక్టుల నిధులు మళ్లించి వైసీపీ మంత్రులు భ్రష్టు పట్టించారని పురపాలకశాఖ మంత్రి నారాయణ కూడా పలుమార్లు వ్యాఖ్యానించారు. అమృత్ పథకం 1.0, 2.0 కింద లక్షకుపైగా జనాభా ఉన్న పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు మిగతా 4లో..



## రైతుల సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలి..!

**మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టే విధంగా వ్యవసాయ అధికారులు సూచించాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. అల్పపీడన ప్రభావం, పంట నష్టం, ఎరువుల లభ్యత తదితర అంశాలపై అధికారుల తో ప్రధానంగా చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఎరువులు అందుబాటులో ఉ ఒడేవిధంగా చూడాలని ఆదేశించారు. పంట మిగతా 2లో..

## శంషాబాద్‌లో రెండో రోజు 24 విమానాల రద్దు

**విశాఖలో మరో 9 విమానాలు**

శంషాబాద్ (సూర్య వాస్తవం): మైక్రోసాఫ్ట్ ఎర్రర్‌కు పరిష్కారం లభించినా.. మారని పరిస్థితి మైక్రోసాఫ్ట్ విండోస్ 'బ్లూస్క్రీన్ ఎర్రర్' సమస్యకు పరిష్కారం లభించినా.. శంషాబాద్ విమానాశ్రయంలో రెండో రోజు కూడా పలు విమాన సర్వీసులకు అంతరాయమేర్పడింది. 24 దేశీయ విమానాలు మిగతా 2లో..



## సత్యసాయి బాబా సేవలు స్ఫూర్తిదాయకం

**హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల**

- పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల

పుట్టపర్తి ,జులై 21 : శ్రీ సత్య సాయిబాబా సేవలు అందరికీ ఎంతో స్ఫూర్తి దాయకమని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల తెలిపారు. ఆదివారం ఉదయం సాయి సన్నిధి మందిరంలో జరిగిన గురుపౌర్ణమి వేడుకలలో గవర్నర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా 5లో..

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in



# జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

శవ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరామర్శకు వెళ్లి బాధితులకు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇప్పటి వరకు, రాష్టంలో 36 రాజకీయ హత్యలు జరిగాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్న జగన్ రెడ్డిపై చర్యలు ఎందుకు తీసుకోకూడదని ప్రశ్నించారు.

వైసీపీ పాలనలో నిజంగా జరిగిన దానిపై చిన్న పోస్ట్ పెడితే సీఐడీతో అరెస్ట్ చేయించారన్నారు. జగన్మోహన్ రెడ్డి సిగ్గులేకుండా తగుదునంటూ... ఢిల్లీలో ధర్నా చేస్తానంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర పతి పాలన కోరుతున్న జగన్ కు మతి తప్పిందని, ఘటనలపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.

వైసీపీ నేతల అబద్దాలను ప్రజలే తిప్పి కొడతారన్నారు. ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్పినా వారి వైఖరిలో మార్పు రావడం లేదన్నారు. గత ఎన్నికల్లో లప్రజలు ఛీ కొట్టి ఛీత్కరించినా వైసీపీ నేతలు మారడంలేదని విమర్శించారు. వారి అబద్ధాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. అధికారం పోవడంతో జగన్ రెడ్డికి బుర్ర దొబ్బి ఎక్కడికెళ్లి ఏం మాట్లాడాలో తెలియడం లేదన్నారు. అసత్యాలు, అబద్ధాలతో కూటిమి ప్రభుత్వంపై బురద చల్లి.. మళ్లీ సీఎం కావాలనే కలలు కంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అబద్ధాలను ప్రజలు నమ్మరని తెలిపారు. జరిగినవి వాస్తవంగా రాజకీయ హత్యలు అయితే ఆ హత్యలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వానికి ఇవ్వాలన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న జగన్ రెడ్డిపై చర్యలు ఎందుకు తీసుకోకూడదన్నారు.

హోంమంత్రి అనిత మాట్లాడుతూ..ప్రజల చేత ఛీత్కరింపబడిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి.. నేడు ప్రజల్లో విషపు బీజాలు నాటడానికి యత్నిస్తున్నాడన్నారు. ప్రజల్లో భయాన్ని సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో పోలీసులను చెప్పు చేతల్లో పెట్టుకుని రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపారని దుయ్యబట్టారు. జగన్ రెడ్డి ఉంటే ఇక బ్రతకలేమనే అభిప్రాయంలోకి నాడు ప్రజలు వచ్చారని, జగన్ రెడ్డి అరాచకాన్ని తట్టుకోలేకనే వైసీపీకి 11 సీట్లు ఇచ్చి పాతి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలు మాట్లాడటం జగన్ రెడ్డికి సిగ్గు అనిపించడం లేదో కాని వింటున్న జనాలు సిగ్గుపడుతున్నరన్నారు. తాను ఎందుకు ఓడిపోయారో తెలుసుకోకుండా.. జగన్ శవరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

36 రాజకీయ హత్యలు, 300 లకు పైగా హత్యాయత్నాలు, 30 ఆత్మహత్యలు, 560 కు పైగా ప్రైవేట్ ఆస్తులు ధ్వంసం చేశారని 1000 వరకు దాడులు, దౌర్జన్యాలు చేశారని,వాటిని మర్చి.. పరామర్శకు వెళ్లి పచ్చి అబద్దాలు, అసత్యాలు చెబుతున్నారన్నారు. వాటికి సంబంధించిన వివరాలు వెంటనే ఇవ్వాలి. వివరాలు ఇవ్వకుంటే తప్పుడు ఆరోపణలపై చర్యలు తీసుకుంతమని హెచ్చరించారు. ఈ మధ్య కాలంలో జరిగిన ఉదంతాలను వివరించారు. హత్యా ఘటనలు నాలుగు మాత్రమే అని వాటి వివరాలు వెల్లడించారు. క్రైమ్ నెంబర్ 137/24 ప్రకారం జూన్ 4న దుగ్గిరాల పోలీస్టేషన్ పరిధిలో హత్య జరిగింది. అందులో చనిపోయిన వ్యక్తి కాశీం టీడీపీ నాయకుడు... చంపిన వ్యక్తి కమల్ వైసీపీకి చెందిన వ్యక్తి గా చెప్పారు. క్రైమ్ నెంబర్ 92/24 ప్రకారం వెల్దుర్తిలో జూన్ 9 టీడీపీ నేత ఎమ్. గిరినాథ్ చౌదరిని వైసీపీ నేతలు సుదేపల్లి రమేష్ తదితరులు చంపారన్నారు. పుట్లూరు మాత్రమో వైసీపీ నేత ఎరకయ్య చనిపోయాడు. క్రైమ్ నెంబర్ 148/24 రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో గొల్ల ఆదికేసువులను వైసీపీ నేతలు కేశవరెడ్డి తదితరులు హతమార్చారని వెల్లడించారు.

జగన్ చెప్పిన అబద్దపు లెక్కలు నిజం కాదు. వైసీపీ ప్రభుత్వంలో నిజంగా జరిగిన ఇన్సిడెంట్ ను రంగనాయకమ్మ చిన్న పోస్ట్ సోషల్ మీడియాలో పెడితే సీఐడితో విచారణ జరిపించి ఇబ్బంది పెట్టారు. గౌతు శిరీష ఒక చిన్న పోస్టు వైసీపీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టారని ఆమెను సీఐడీ ఆఫీసులో కూర్చోబెట్టారన్నారు. చింతకాలయ విజయన్ ను ఇబ్బంది పెట్టారు. జనసేన నాయకులను ఇబ్బంది పెట్టారు. నిజాలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా... తప్పుడు కేసులు పెట్టారు. నేటికీ వాళ్లు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. నేడు జగన్ రెడ్డి ఇష్టానుసారం తప్పుడు ప్రచారం చేస్తున్నాడు.

జగన్ రెడ్డి మాటలు జనాలు ఎలా నమ్ముతారు అనుకుంటున్నాడో.. కాని వ్యక్తిగత హత్యపై ఒక ప్రైమ్ మినిస్టర్ కు లెటర్ రాసి రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతున్నాడంటే.. ఆయన ఎంత ఘనుడో అర్థం చేసుకోవాలి. 2019 లో జగన్ రెడ్డి అధికారం చేపట్టాక.. రాజ్యాంగా హక్కుల ఉల్లంఘన జరుగుతుందని ఏపీ హైకోర్టే చెప్పిందని గుర్తు చేశారు. వినుకొండ ఘటనలో నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపితే.. జగన్ రెడ్డి వినుకొండ వెళ్లి మళ్లీ రెచ్చగొడుతున్నాడని చెప్పారు. గవర్నర్ దగ్గరకు వెళ్లతామని చెబుతున్నాడు. వైసీపీ నేతలు కూల్చేసిన భవనాలు, డిజీపీ పక్కనే మా పార్టీ ఆఫీసపై చేసిన దాడి. చంద్రబాబు చలో ఆత్మకూరు పెడితే చంద్రబాబు ఇంటికి పెద్ద తాళ్లు కట్టి బందించిన తీరు. జోగి రమేష్ తో చంద్రబాబు ఇంటిపై దాడి చేయించింది. జై జగన్ అననందుకు తోట చంద్రను పీక కోసింది. ఇలాంటి ఘటనలపై మేము ఎవరిదగ్గరకు వెళ్లి ఉండాలి. నేను మహిళా అధ్యక్షురాలిగా ఉన్నప్పుడు మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు ఈ ఘటనలపై అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేశా. ఛానల్ , పేపర్ ఉందని నోటికి వచ్చినట్లు ఫేక్ గా మాట్లాడితే ఉరుకోమని హెచ్చరించారు.

జగన్ రెడ్డి గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఆడబిడ్డలపై జరిగిన అత్యాచారాలమీద మాట్లాడలేదు. నేడు చంద్రబాబు పాలనలో వెంటనే నింధితులను అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తున్నాం. నా కంటే ముందే చంద్రబాబు గారు స్పందించి చర్యలకు ఆదేశిస్తున్నారు. అది అడ్మినిస్ట్రేషన్ అంటే. ఏ రోజైనా ఒక్క రివ్యూ కూడా చేయని జగన్ లాఅండర్ ఆర్డర్ గురించి మాట్లాడుతుటే సిగ్గు అనిపించడంలేదా? చంద్రబాబు మీద ఒక్క మాట మాట్లాడు తున్నారంటే ప్రజలందరి మీద మాట్లాడినట్లే నని దుయ్యబట్టారు. నిజం అయితే ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటాం. వర్గ విభేదాల మధ్య జరిగిన హత్యను రాజకీయం కోసం వాడుకోవడానికి జగన్ రెడ్డి వచ్చాడు. జగన్ రెడ్డి ఆటవిక పాలన సాగుతోంది అంటూ మాట్లాడుతుంటే నిజంగా నవ్వు వస్తోంది. సీఎం కుర్చికోసం సొంత బాబాయిని చంపిన వ్యక్తి, కోడికత్తి కేసులో ఒక దళితున్ని ఇరికించిన వ్యక్తి, మళ్లీ గులకరాయి డ్రామాతో సీఎం కావాలనుకున్న వ్యక్తి ఆటవిక పాలన గురించి మాట్లాడటం సిగ్గుచేటు.

సొంత చెల్లి న్యాయం చేయమని అడిగితే ఐదేళ్లలో ఒక్క అడుగుకు కూడా ముందుకు వెయలేదు. మళ్లీ అవినాష్ రెడ్డి మంచోడు అంటూ వెనకేసుకు



వచ్చాడు. సిగ్గులేకుండా ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తాడంట. రా నేను వస్తా నువ్వు ఏమి చేశావో చెప్పు. మేము ఏం చేశామో చెబుతాం. ఢిల్లీలో కూర్చుని వివేకాదరెడ్డి హత్య గురించి చెబుతారా? టీడీపీ నేతలపై చేసిన దాడుల గురించి చెబుతారా? మాజీ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు ఇంటిపై చేసిన దాడి గురించి మాట్లాడుతారా? చంద్రబాబు అమరావతి వెళ్లినప్పుడు రాళు విసిరి భావస్వేచ్ఛ ప్రకటన అన్నది చెబుతారా? ఏది ఆటవిక పరిపాలన మేము ఏనాడైనా రాళ్లు విసిరామా జగన్ రెడ్డి. నువ్వు రోడ్డు మీదకు వచ్చినప్పుడు నిన్ను ఎవరైనా అడ్డుకున్నారా?. పిన్నెల్లి పరామర్శకు వచ్చావు కదా ఎవరు అడ్డుకోలేదే? ఎన్నో ఘాతుకాలు చేసి మళ్లీ సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతారా?

ఈ సాక్షి పాంప్లేట్ పేపర్ లో జగన్ రెడ్డికి ఇచ్చిన వెహికల్ గురించి తప్పుడు రాతలు రాశారు. అసలు జగన్ రెడ్డి అనే వ్యక్తి నేడు కేవలం పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే. మాజీ సీఎం అని గౌరవించి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చారు. టాటా సఫారి ఇచ్చారు. అయినా తెగ బాధపడుతున్నారు. 2019 లో సీఎంగా నువ్వు ఎక్కినప్పుడు నాడు చంద్రబాబు కు ఇచ్చింది కూడా టాటాసఫారే.. నేటికి కూడా సీఎం టాటాసఫారీనే వాడుతున్నారు. గవర్నమెంట్ మీద బురద చల్లాలనే కుట్రతో ఇది మీరు చేసిన డ్రామా. జగన్ రెడ్డి వేరే కారు ఎక్కినా ఆయన వెంటనే ప్రోటోకాల్ కారు వెళ్లింది. ఎక్కడా ప్రోటో కాల్ అతిక్రమించలేదు. ఎక్కడా సెక్యూరిటీ తగ్గించలేదు. జగన్ రెడ్డి ఇంటిపైకి ఎవరూ దాడికి రాలేదు. ఎక్కడికైనా వెళ్తానంటే పోలీసులు చేత తాళ్లు కట్టించలేదు. అయినా ఆటవిక పాలన అంటున్న మీరు ఏది ఆటవిక పరిపాలనో చర్చకు సిద్దామ జగన్ రెడ్డి. మీ నాయకుల చేతనే మళ్లీ గులకరాళ్లు విసిరించుకుని మాపై రుద్దడానికే బులెట్ ప్రూఫ్ కారు దిగి మీ కారులో వెళ్లి మళ్లీ నాటకాలు ఆడుతున్నారు.

22 నుండి అసెంబ్లీ ఉండటంతో... అసెంబ్లీకి వస్తే జగన్ బండారం బయట పడుతుందని. ఢిల్లీలో ధర్నా అంటూ నాటకాలు ఆడుతున్నాడు. ఈ పది రోజుల్లో చంద్రబాబు రిలీజ్ చేసిన వైట్ పేపర్లలో ఆయన చేసిన దోపిడీలు దౌర్జన్యాలు బయటకు వస్తాయి.. వాటిపై చర్చ జరుగుతుందన్న భయంతోనే ప్లాన్ ప్రకారమే వ్యక్తిగత హత్యను శవరాజకీయంగా మార్చాడు. జగన్ కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలి. అసెంబ్లీలోనే అటవికరాజకీయంపై చర్చించాలి. గవర్నమెంట్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తే జగన్ రెడ్డే కాదు ఎవరిపైనైనా కేసులు పెట్టడానికి కూడా వెనుకాడం. నాడు రఘురామను ఎందుకు కొట్టి వేధించారు. అసలు రాజద్రోహం కేసే లేదు. ఆ కేసే ఉంటే.. ఫస్ట్ అరెస్ట్ చేయాల్సింది జగన్ రెడ్డినే. సొంత జిల్లాలో నాగమ్మపై హత్య జరిగినా కనీసం ఆమె ఇంటికి కూడా వెళ్లలేదు. గత ఐదేళ్లలో ఒక్క బాధిత ఇంటికి వెళ్లని జగన్ రెడ్డి నేడు మాట్లాడటం సిగ్గుచేటు.

వినుకొండ ఘటనలో వాళ్ల మాజీ ఎమ్మెలేనే చెప్పాడు... అతను గంజాయి మత్తులో చంపాడని. ప్రతి ఘనట వెనుక గంజాయి ఉంది. గత వైసీపీ పాలనలో గంజాయిని రాష్ట్ర పంటగా పండించారు. మళ్లీ సిగ్గులేకుండా విషపు బీజాలు నటుతున్నారని మాట్లాడుతున్నారు. ఐదేళ్లక్రితమే జగన్ రెడ్డి విషపు బీజాలు నాటాడు. దాని తాలుక అవశేషాలు నేడు బయట పడుతున్నాయి. వాటిని మేము ప్రక్షాళన చేస్తున్నాం. డిపార్ట్ మెంట్ లలో కూడా మార్పు మొదలైంది. ఎస్పీలను పేరు పెట్టి జగన్ రెడ్డి విమర్శలు చేయడం సిగ్గుచేటు. నాడు రాజారెడ్డి రాజ్యంగం అమలు చేసి నేడు అంబేద్కర్ రాజ్యాంగం చంద్రబాబు అమలు చేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు.

ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసిన జగన్ రెడ్డిపై చర్యలు తీసుకుంటాం. జగన్ రెడ్డి రక్తచరిత్ర అంతా బయటకు తీస్తే గ్రాంథాలు అవుతాయి. నేడు హత్యలు, అత్యాచారాలు జరిగిన చోట నింధితులను వెంటనే అరెస్ట్ చేశాం. చిన్నపిల్లల మీద జరుగుతున్న అగాయి త్యాలపై ప్రత్యేక కోర్టులు తీసుకు వస్తాం. కేవలం బీసీలపై వైసీపీ పాలనలో 300 మందిని హతమార్చారు.తన అక్కను ఏడిపించవద్దన్న పాపానికి ఒక బాలున్ని కిరోసిన్ పోసి చంపారు. పేరేచర్లలో ఒక మైనర్ బాలికను వైసీపీ నాయకుడు వ్యభిచార కూపంలోకి పంపించాడు ఆరు నెలల తరువాత ఆ పాప బయటకు వచ్చి విలపిస్తే నేటికి చర్యలు లేవు. ఇలాంటి ఘటనలు కోకొల్లలు. ప్రతి క్రైమ్ నింధితుడితో జగన్ రెడ్డి ఫోటో దిగాడు. అలా అయితే జగన్ రెడ్డినే ముందు అరెస్ట్ చేయాలి.

చిన్నపిల్లలపై అఘాయిత్యాలు గంజాయి, మద్యం మత్తులోనే ఎక్కువగా జరుగుతున్నాయి. పక్కింటివారు, స్థానికులు, బందువులు, తెలిసిన వారే చిన్నారులపై అత్యాచారాలు చేస్తున్నారు. దాన్ని ఏవిధంగా అరికట్టాలి. వాటిని అరికట్టడానికి ఏవిధంగా అవగాహన కల్పించాలని అనేదానికి ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తున్నాం. ఆ స్పెషల్ డ్రైవ్ లో ఎస్పీలో పాటు నేడు కూడా వెళ్లి బడిపిల్లలో తో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తామని హోం మంత్రి చెప్పారు. అత్యాచారాలపై టాక్స్ ఫోర్ ఏర్పాటు చేసి జరుగుతున్న ఘటనలను పూర్తిగా అరికడతాం.. దీనికి నాలుగైదు రోజుల్లో టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. జగన్ రెడ్డి ఢీల్లికీ వెళ్లినా ఆయన చరిత్ర అందరికి తెలుసిందే. ప్రజలే వారిని తిప్పికొడతారని పేరొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ పదవి మాకు ఇవ్వాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

అవకాశం ఇస్తామన్న భరోసా కల్పించాలని కోరారు. డిప్యూటీ స్పీకర్‌ను ప్రతిపక్ష సభ్యుల నుంచి ఎంపిక చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరాం రమేశ్, కె. సురేశ్ కోరారు. నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్, బిహార్, ఒడిశాలకు ప్రత్యేకహోదా కల్పించాలని వైకాపా, జేడీయూ, బిజేడీ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్ హిందూ భక్తుల 'కావిడి యాత్ర' అంశాన్ని ప్రస్తావించారు. కావిడి యాత్ర జరిగే మార్గంలోని హోటళ్లపై కచ్చితంగా యజమాని పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలోనే వివాదం ప్రారంభమైందన్నారు. ఇలా చేయడం వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ముస్లిం సామాజిక వర్గానికి చెందిన హోటల్ యజమానులు ఆందోళన చేస్తున్నట్లు వివరించారు. దీనిపై ఈ సమావేశాల్లో ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సమావేశం అనంతరం పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 44 పార్టీల నుంచి 55 మంది నేతలు సమావేశానికి హాజరైనట్లు చెప్పారు. సభలను సజావుగా నడిపించే బాధ్యత అధికారపక్షంతోపాటు ప్రతిపక్ష నేతలపైనా ఉంటుందన్నారు. పార్లమెంట్ నిబంధనలకు లోబడి ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కీలకమైన 24 శాఖలకు సంబంధించి స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, వాటికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా వివిధ శాఖల మంత్రులతో ఎంపీలు నేరుగా సంప్రదింపులు జరిపేందుకు వీలుగా సంప్రదింపుల కమిటీలను పునరుద్ధరించాలని అఖిలపక్ష భేటీలో కోరినట్లు ఆయన తెలిపారు.



# రైతుల సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలి..!

మొదటిపేజీ తరువాయి..

పొలాల్లో నీటి నిల్వ తొలగింపు, తేమ ద్వారా ఆశించే తెగుళ్ల నివారణకు రైతులకు సూచనలు చేయాలని పేర్కొన్నారు. అలాగే, ఉపాధి హామీ పథకంలో పంట



కాలువలు, డ్రెయిన్లలో తక్షణమే పూడిక తీసి నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. చెరువులు, ప్రాజెక్టుల్లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వెంటనే రైతులకు రక్షణ చర్యలు సూచించండి.. ఎరువులు అందుబాటులో ఉండాలి.. ఉపాధి హామీలో పంట కాలువలు పూడిక తీసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రకాశం బ్యారేజీకి వరద ఉద్ధృతి..

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టుకు%% ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టుకు వరద పెరుగుతోంది. ప్రాజెక్టు స్పిల్ వే వద్ద నీటిమట్టం 31.7 మీటర్లకు చేరింది. ఎనిమిదిన్నర క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు వరదలు ప్రకాశం బ్యారేజీని ముంచెత్తుతున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు ప్రభావం స్పష్టంగా కనబడుతోంది. ఎగువన కురిసిన భారీ వర్షాలకు వరదలు తోడు కావడంతో ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతం చిగురుటాకులా వణుకుతోంది.

ఖమ్మం జిల్లా పెదవాగు గండి ప్రభావంతో వరద బారిన పడిన వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలు ఇప్పుడిప్పుడే ఆ ప్రభావం నుంచి బయటపడుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో కొండవాగులు ఉప్పొంగి రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి .గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొండవాగులు పొంగడంతో బుట్టాయిగూడెం మండలం కామవరం అడివి ప్రాంతంలో గల గుబ్బల మంగమ్మ గుడి ఆలయానికి భక్తులు రావద్దని పోలీసు హెచ్చరిక జారీ చేశారు.వర్షాలు తగ్గేవరకు ఆలయానికి భక్తులు రావద్దని కోరుతున్నారు. జంగారెడ్డిగూడెం మండలం కొంగవారిగూడెం ఎర్రకాల్వ జలాశయానికి నిలకడగా వరద కొనసాగుతోంది. జలాశయం పూర్తి నీటిమట్టం 83.50 మీటర్లు కాగా ప్రస్తుతం 81.06 మీటర్ల వద్ద వరద కొనసాగుతోంది.ప్రాజెక్ట్ లో ప్రస్తుతం ఇన్‌ఫ్లో 7600 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఫ్లో 10200 క్యూసెక్కులుగా ఉంది. నాలుగు గేట్లు ఎత్తి 10200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పశ్చిమగోదావరిజిల్లా నరసాపురం గోదావరి నది ఉగ్రరూపం దాల్చడంతో నరసాపురం –సఖినేటిపల్లి రేవుల మధ్య రాకపోకలను నిలిపివేశారు. ఎర్ర కాలువ ఉధృతితో వరద నీరు పెద్ద ఎత్తున చేరడంతో భీమవరంలోని యనమదుర్రు డ్రైన్ ప్రమాదకరంగా మారింది..ఎర్ర కాలువ నుండి నీరు వదలడంతో యనమదుర్రు డ్రెయిన్ లో32 అడుగుల నీటిమట్టానికి చేరుకుంది. ఇరిగేషన్ అధికారులు.. రెండవ ప్రమాదక హెచ్చరికను జారీ చేసారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో వరద ప్రభావానికి కోతకు గురై లంక భూములు గోదావరి నదిపాయలో కలిసిపోతున్నాయి. ముమ్మిడివరం మండలం గురజాపులంక, కూనాలంక, కమిని, పొట్టిలంక, కొత్తలంక, వలసలతిప్ప ప్రాంతాలలో వరద ఉధృతికి విలువైన లంక భూములు ధ్వంసమైపోతున్నాయి. గత సంవత్సరం వరదల సమయంలో శాశ్వత పరిష్కారంగా గోదావరికి రెండువైపులా రివిట్ మెంటు కొరకు నూటయాభై కోట్ల రూపాయలను మంజూరుచేసినా పనులు కార్యరూపం దాల్చలేదు. సాగు భూములు కళ్ళ ముందే కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధవళేశ్వరం దగ్గర రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తే వరద ఉధృతి మరింత పెరుగుతుంది. గ్రామాలలో ఇళ్లల్లోకి కూడా నీళ్లు వస్తుంటాయి. లంక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధం తెగిపోతుంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా లంక గ్రామాలకు మరపడవలు కేటాయించారు అధికారులు. లంక గ్రామాలైన గురజాపులంక, కూనాలంక, కమిని ప్రాంతాలకు వరద ప్రభావంతో రోడ్డు నీట మునిగి రాకపోకలు స్థంభించాయి..రాకపోకలకు మరపడవలను కేటాయించారు .. ప్రతి ఏడాది వరదల సమయంలో మర పడవలపై రాకపోకలు సాగించడం తప్ప శాశ్వత పరిష్కారాలు దిశగా ప్రభుత్వాలు ఆలోచించడం లేదని లంక గ్రామాల ప్రజలు అంటున్నారు. మరోవైపు.. ఒడిశా తీరంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. వాయువ్యదిశగా కదులుతూ రాగల 12 గంటలలో ఛత్తీస్‌గడ్ మీదుగా ప్రయాణించి తీవ్ర అల్పపీడనం బలహీనపడనుంది.దీని ప్రభావంతో రాగల 24 గంటలలో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురవనున్నాయి. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సముద్రం అలజడిగా మారడంతో మత్స్య కారుల వేటపై నిషేధం కొనసాగుతోంది. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. రోడ్లు తెగి రాకపోకలు నిలిచిపోయాయి. వీధుల్లోకి నీళ్లు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల వల్ల గోదావరికి భారీగా వరద వస్తుంది. అయితే గోదావరి వరద ఇంకా మొదటి ప్రమాద హెచ్చరిక రాకముందే శబరి నదికి కూడా భారీగా వరద రావడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఛత్తీస్‌చఘడ్–ఒరిస్సా రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల శబరి నదికి 28 అడుగులకి వరద చేరుకుంది. దీంతో.. గోదావరికి పోటు ఏర్పడుతుంది. గోదావరి నుంచి దిగువకి వెళ్లే నీటి వేగం స్తంభించింది. దీంతో ఇప్పటికే భారీ వర్షాలు వల్ల పలు ప్రాంతాల్లో వరద ప్రమాదం ఏర్పడింది. తెలంగాణ నుంచి ఆంధ్రా మీదుగా ఛత్తీస్‌చఘడ్–ఒరిస్సా వెళ్లే రహదారులు స్తంభించి పోయాయి. ఛత్తీస్‌చఘడ్, ఒరిస్సా రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ఏపీలోని అల్లూరి జిల్లాలోని అనేక గ్రామాలకు ముంపు ఏర్పడింది. పలు గ్రామాలకు వెళ్లే రహదారులు స్తంభించాయి. అదేవిధంగా కొన్ని గ్రామాలకు చుట్టూ నీళ్లు చేరడంతో ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారందరికీ నేనున్నానంటూ.. రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష గ్రామ గ్రామాన తిరుగుతున్నది. గ్రామాల్లో వైద్య శిబిరాలు, లాంచీలను సిద్ధం చేసినట్లుగా ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు. తాను సొంత వాహనాలని బాధిత కుటుంబాల వారి కోసం ఏర్పాట్లు చేసినట్లుగా చెప్తున్నారు. కాగా డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. గోదావరి నది ఉధృతి దృష్ట్యా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ మహేశ్‌కుమార్ వెల్లడించారు. సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను కూడా రద్దు చేస్తున్నట్లు తెలిపారు.అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్‌లో భారీ వర్షాల కారణంగా రెండ్రోజులపాటు సెలవులు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ దినేశ్‌కుమార్ ప్రకటించారు. పాడేరు డివిజన్‌లో మాత్రం సోమవారం నుంచి విద్యాసంస్థలు కొనసాగనున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో గోదావరిలో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద నీటి మట్టం 10 అడుగులు దాటింది. దీంతో ధవళేశ్వరం నుంచి 7.5 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలారు. మరోవైపు డెల్టా కాలువలకూ నీటిని విడుదల చేశారు. గత రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలతో భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది. ఈ క్రమంలోనే అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు మండలం కుంట దగ్గర జాతీయ రహదారిపై వరద నీరు పోటెత్తింది. ఈ వరద దెబ్బకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఎటు వెళ్లే మార్గం లేక వరద నీటిలోనే వాహనాలు ఆగిపోయాయి. ఒక పక్క గోదావరి, మరోవైపు శబరి నది పొంగి పొర్లడంతో జాతీయ రహదారిపైకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఇక, విలీన మండలాల్లో పలు చోట్ల రహదారులపైకి వరద నీవరు వచ్చి చేరింది. ఏటపాక, కూనవరం, వీఆర్ పురం, చింతూరు మండలాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ల దగ్గరకు వరద నీరు చేరుతుంది. ముంపు ప్రాంతాల్లో పోలవరం నిర్వాసితులు ఇళ్లు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే పలు చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు అధికారులు.



# రేపటి నుంచి అసెంబ్లీ..




మొదటిపేజీ తరువాయి..

మండలిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. 23న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లును సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. శాంతిభద్రతలు, మద్యం, ఆర్థిక శాఖలపై శ్వేతపత్రాలను అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేయనుంది.

## శంషాబాద్‌లో రెండో రోజూ 24 విమానాల రద్దు

మొదటిపేజీ తరువాయి..

రద్దయ్యాయి. శుక్రవారం ఇదే సమస్యతో 36 దేశీయ, అంతర్జాతీయ విమానాలు రద్దయిన విషయం తెలిసిందే. మైక్రోసాఫ్ట్ సమస్య పరిష్కారమైనా.. శనివారం శంషాబాద్‌లో పలు విమానాలు రద్దుకావడం గమనార్హం..! ఇందుకు కొన్ని విమానయాన సంస్థలే కారణమని ఎయిర్‌పోర్ట్ అధికారులు వివరించారు. హైదరాబాద్ రావాల్సిన పలు దేశీయ విమానాలు కూడా రద్దవ్వడంతో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. అటు విశాఖపట్నంలో కూడా 9 విమానాలు రద్దయ్యాయి. మరోవైపు దేశవ్యాప్తంగా విమాన సర్వీసుల సేవల పునరుద్ధరణ పూర్తిస్థాయిలో జరిగినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రకటించింది..

## రైతుల సమస్యలపై తక్షణ చర్యలు చేపట్టాలి..!

మొదటిపేజీ తరువాయి..

పొలాల్లో నీటి నిల్వ తొలగింపు, తేమ ద్వారా ఆశించే తెగుళ్ల నివారణకు రైతులకు సూచనలు చేయాలని పేర్కొన్నారు. అలాగే, ఉపాధి హామీ పథకంలో పంట కాలువలు, డ్రెయిన్లలో తక్షణమే పూడిక తీసి నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. చెరువులు, ప్రాజెక్టుల్లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వెంటనే రైతులకు రక్షణ చర్యలు సూచించండి.. ఎరువులు అందుబాటులో ఉండాలి.. ఉపాధి హామీలో పంట కాలువలు పూడిక తీసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం

**ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయనున్న సీఎం**

నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం జరగనుంది. మధ్యాహ్నం రెండున్నర గంటలకు టీడీఎల్పీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై టీడీఎల్పీలో చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు పూర్తి స్థాయిలో సబ్జెక్టులను ప్రిపేరై రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేయనున్నారు. నియోజకవర్గాల్లో సమస్యలను సభలో ప్రస్తావించేలా స్టడీ చేసి రావాలని చంద్రబాబు సూచించనున్నారు. బయట చేస్తున్న దుష్ప్రచారాన్నే వైసీపీ సభలో కూడా చేస్తే గట్టి కౌంటర్లివ్వాలని టీడీపీ భావిస్తోంది.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## హామీల అమలు కోసం నానా తంటాలు

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడింది. ఎమ్మెల్యేలు పార్టీని వీడిపోతున్నా..కట్టడి చేసుకోలేని వారు.. మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తోంది. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత మన కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయిం చింది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. ఏడు నెలలకే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే..కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడించుకుంటున్నారు. ఉన్న ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచారణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. కానీ సుప్రీం సుతిమెత్తగా మొట్టికాయలు వేసిందనే చెప్పాలి. విచారణ కమిషన్ జడ్జిని మార్చండి అని చెప్పిందే తప్ప..విచారణ ఆపమని చెప్పలేదు. దీనికి కూడా సుప్రీం తమకే అనుకూలంగా చెప్పిందని కెటిఆర్ తదితరులు జబ్బలు చర్చుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమంటున్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని భరోసా ఇస్తోంది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15 గడువు కంటే ముందే ఏకకాలంలో రుణమాఫీ చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతుల ఖాతా సంఖ్య 70లక్షలే. ఇంకా దాదాపు 6.36 లక్షల మంది రైతులకు రుణాలు ఉన్నా రేషన్ కార్డులు లేవు. వారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. ఆ లబ్ది కూడా అరకొర రైతులకే లబ్ధి చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదుకుందా అంటే అదీ లేదు. ఏనాడూ బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాలను పరిశీలించిన పాపాన పోలేదు. రైతులు ఏం పంట వేయాలో తామే చెబుతామని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ నష్టాల ఊబిలోకి దించారు. రబీలో పంట వేసుకోవాలా వద్దా, వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా లేదా అన్న సంశయంతో చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరం అయ్యారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని నడిసంద్రంలో వదిలేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో భయపెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భారీ లెక్కలతో పబ్బం గడిపారే తప్ప ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాలకు, రైతుల అభివృద్ధికి పాటుపడలేదు. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబ సభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేసుకుంటూ..ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ నడుం బిగించింది. రైతురుణమాఫీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యల్లో చిత్తశుద్ధి ఉంది. ఎందుకంటే ఈ హామీ అమలు కోసం వారు నానా తంటాలు పడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచీ రాష్ట్ర పురోగాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రైతులను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు పక్కా ప్రణాళికలను రూపొందిస్తోంది.

# కేరళ రాష్ట్రంలో నిపా వైరస్ కలకలం

మొదటిపేజీ తరువాయి..

అతడిని బతికించేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు ఆమె వెల్లడించారు. "వెంటిలేటర్‌పై బాలుడికి చికిత్స అందిస్తున్నారు. ఈ రోజు ఉదయం నుంచి మూత్ర విసర్జన తగ్గింది. కార్డియాక్ అరెస్ట్ తర్వాత, డాక్టర్లు అతడిని బతికించే ప్రయత్నాలు చేసినా విఫలమయ్యాయి. 11.30 గంటలకు అతను మరణించాడు" అని వీణా జార్జ్ తెలిపారు. నిపా ప్రోటోకాల్ ప్రకారం అంత్యక్రియనను నిర్వహించనున్నట్లు మంత్రి చెప్పారు. బాలుడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ చర్చించిన తర్వాతే అంత్యక్రియలకు సంబంధించిన మరిన్ని విషయాలను నిర్ణయిస్తామని జార్జ్ తెలిపారు. గతంలో నాలుగు సార్లు రాష్ట్రాన్ని వణికించిన నిపా వ్యాధి నివారణకు ప్రత్యేక కార్యాచరణ క్యాలెండర్ రూపొందించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. 2019, 2021, 2023లో కోజికోడ్ జిల్లాలో, 2019లో ఎర్నాకులం జిల్లాలో నిపా వ్యాప్తి నమోదైంది. కోజికోడ్, వాయనాడ్, ఇడుక్కి, మలప్పురం, ఎర్నాకులం జిల్లాల్లోని గబ్బిలాలలో నిపా వైరస్ యాంటీబాడీల ఉనికిని గుర్తించారు. నిపా' వైరస్‌పై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ మరణం నిపా వైరస్ కారణంగానే సంభవించిందని ధృవీకరించుకున్న వెంటనే కేరళకు వైద్య బృందాన్ని పంపించింది. ప్రాణాంతకంగా మారిన ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు చర్యలు చేపట్టింది. కేరళ రాష్ట్రానికి ఆ మేరకు సూచనలు జారీ చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయాన్ని అందిస్తామని వెల్లడించింది. కేస్ ఇన్వెస్టిగేషన్, వ్యాధి సంక్రమణ విస్తృతిని గుర్తించేందుకు సాంకేతిక సహాయాన్ని అందించనుంది.

# గురువు లేకపోతే అంతా చీకటే..!

గురువులేనివాడు అంధుడితో సమానం అనే నానుడి ఉంది.. వ్యక్తికి తొలి గురువు అమ్మే, కానీ గురువు మాత్రం రెండో తల్లి. మనిషి రెండు సార్లు జన్మిస్తాడని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. తల్లిదండ్రుల కలయికతో తొలిసారి... విశ్వసనీయమైన గురువును అంగీకరించడం ద్వారా రెండోసారి జన్మిస్తాడు. గాయత్రి మాత సహకారంతో వేద విజ్ఞానం, వ్యక్తిత్వం అలవరుచుకోవడంలో గురువు తండ్రి పాత్రను పోషిస్తాడు. జీవితంలో సరైన మార్గంలో నడిపించడానికి గురువు బోధనలు ఉపయోగపడతాయి. గురువే లేకపోతే అజ్ఞానం అనే చీకటిలోనే మనిషి కూరుకుపోతాడు. ఆచార్యుడు ప్రమాదం నుంచి మనల్ని కాపాడే వ్యక్తి కూడా.

ఉపనిషత్తులలో కఠోపనిషత్తుకు విశిష్ట స్థానం ఉన్నది. ఇది హృదయోపాసన ద్వారా ముక్తిని సాధించే విద్యను ప్రవచించింది. దీనిలో మృత్యువే గురువు. ఇది మృత్యుంజయ విద్యను ఉపదేశించింది. శంకరాచార్యులు భాష్యం రాసిన పది ఉపనిషత్తులతో ఇది కూడా ఒకటి. వ్యక్తి తనకు తోచిన విధంగా ప్రయాణం చేసి దానికి సంబంధించిన అనుభవం పొందుతాడు. మార్గంలో సూచనలు లేకపోతే ప్రయాణం దారి తప్పే అవకాశాలు ఎక్కువ. జ్ఞాన బోధ వల్ల జీవితానికి మార్గనిర్దేశం కలుగుతుంది. అది గురువు వల్లే సాధ్యం. అస్పష్టమైన ఆలోచనలుండే వ్యక్తి పొగమంచులాంటి వాడు. పొగమంచులో ప్రయాణం, అంధుడి ప్రయాణం లాంటిది. గురువు సమాచారం అందించి, మద్దతు ఇచ్చి సహాయం చేస్తాడు.

గురువులు, పరమ గురువులు లేరని కొందరు వాదిస్తారు. తన గురించి తెలుసుకోవాలనే తపించువారికి గురువు దర్శనమిస్తాడు. ప్రతి సద్గురువు ఒకే లక్ష్యాన్ని కలిగి ఉంటాడు. తన చుట్టూ చేరిన శిష్యులకు వారి నిజ స్వరూపాన్ని గుర్తుచేసి, అమరులని, వెలుగు స్వరూపులని ఎవరికి వారు అనుభవం ద్వారా తెలుసుకొనేటట్టు మార్గదర్శకత్వం చేస్తాడు. గురువు తన సాన్నిధ్యం శిష్యుడిలో మార్పునకు శ్రీకారం చుడుతుంది. అది అయస్కాంతం వద్ద ఇనుప ముక్కలో కలిగిన మార్పు లాంటిది.



మానవజాతి మొదలైనప్పటి నుంచి గురుశిష్య పరంపర ఆరంభమైంది. యోగశాస్త్రం ప్రకారం 'సమస్త జీవుల హృదయాలలో ఉన్న దైవమే గురువులందరికీ గురువు. సమస్త జ్ఞానానికి, పరిపూర్ణతకు అతడే బీజం'.గురువు అనే తత్త్వం లేక సిద్ధాంతం గురువు రూపం ద్వారా పనిచేస్తుంది. పూర్వ కాలంలో శిష్యులకు గురువు బాధ్యతలను అప్పగించేవాడు. ఇక్కడ గురువు చెప్పిన పనిని, ప్రశ్నించకుండా శిష్యుడు చేయాలి. కాని నేటి తరంలో శిష్యులకు స్వతంత్రం ఎక్కువైంది. వేదకాలంలో గురువులను శిష్యులు నిత్యం ప్రసన్నం చేసుకునేవారు. విద్యాభ్యాసం పూర్తయినంత వరకూ శిష్యుడు గురువు సంరక్షణలో ఉండేవాడు. గురువులను గౌరవించి, ఆరాధించే నిజమైన శిష్యుడు విద్యలో పురోగమించేవాడు.

లోకానికంతటికీ జ్ఞానాన్ని అందించిన గురువు వ్యాసుడు కాబట్టి ఆయన జన్మ తిథి అయిన ఆషాఢ శుద్ధ పూర్ణిమను గురు పూర్ణిమగా జరుపుకోవడం భారతీయ సంప్రదాయం. మామూలు రోజులలో కన్నా గురు పూర్ణిమ నాడు గురువు నుంచి వెలువడే ఆశీర్వచనాలు వేయి రెట్లు ఎక్కువగా లభిస్తాయి. అందుకే ఈ రోజు గురుపూజోత్సవంలో పాల్గొని గురువు కరుణా కటాక్షాలు పొందుతారని నమ్ముతారు.

# స్థిరాస్తి.. రకాలు.. , భూముల స్థితి..

సూర్యవాస్తవం, ప్రతినిధి:
స్థిరాస్తుకు, వ్యక్తిగత ఆస్తులకు ప్రత్యేక స్వభావం, స్వరూపం ఉంటాయి. భూములకు గాను వివిధ రకాలైన గుర్తింపు ఉంటుంది. వాటి వివరాలు ఈ విధంగా ఉంటాయి.

గ్రామకంఠం :
గ్రామంలో నివసించేందు%ం%కు కేటాయించిన భూమిని గ్రామ కంఠం అంటారు. ఇది గ్రామానికి చెందిన ఉమ్మడి



స్థలం. ఇందులో ప్రభుత్వ సమావేశాలు, సభలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. గ్రామ కంఠం భూ వివరాలు పంచాయతీ రికార్డుల్లో ఉంటాయి.

అసైన్డ్‌భూమి :
భూమిలేని నిరుపేదలు సాగు చేసుకునేందుకు, ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన భూమి. దీనిని వారసత్వ సంపదగా అనుభవించాల్సిందే తప్ప ఇతరులకు అమ్మడం, బదలాయించడం కుదరదు.

ఆయకట్టు :
ఒక నీటి వనరు కింద సాగయ్యే భూమి మొత్తం విస్తీర్ణాన్ని ఆయకట్టు అంటారు.

బంజరు భూమి (బంచరామి) :
గ్రామం, మండల పరిధిలో ఖాళీగా ఉండి ప్రజావసరాల కోసం ప్రభుత్వం నిర్దేశించిన భూమి. దీనిని రెవెన్యూ రికార్డుల్లో ప్రత్యేక గుర్తులతో సూచిస్తారు.

అగ్రహారం :
పూర్వకాలంలో బ్రాహ్మణులకు శిస్తు లేకుండా తక్కువ శిస్తుతో ఇనాంగా ఇచ్చిన గ్రామం లేదా అందులోని కొంత భాగాన్ని అగ్రహారం అంటారు.

దేవళ్ ఇనాం :
దేవాలయ ఇనాం భూమి. దేవాలయాల నిర్వహణ కోసం పూజారుల పేరునగానీ, దేవాలయం పేరున కేటాయించిన భూమి.

అడంగల్ (పహాణీ):
గ్రామంలోని సాగు భూముల వివరాలు నమోదు చేసే రిజిస్టర్‌ను అడంగల్ (పహాణీ) అంటారు. ఆంధ్ర ప్రాం తంలో అడంగల్ అనీ, తెలంగాణలో పహాణీ అని పిలుస్తారు. భూమికి సంబంధించి చరిత్ర మొత్తం ఇందులో ఉంటుంది. భూముల కొనుగోలు, అమ్మకాలు, సాగు చేస్తున్న పంట వివరాలు ఎప్పటికపుడు ఇందులో నమోదు చేస్తారు.

తరి : సాగు భూమి.
ఖుష్కీ : మెట్ట ప్రాంతం.

గెట్టు: పొలం హద్దు.
కౌల్దార్ : భూమిని కౌలుకు తీసకునేవాడు.
కమతం : భూమి విస్తీర్ణం.
ఇలాకా : ప్రాంతం
ఇనాం : సేవలను గుర్తించి ప్రభుత్వం ఇచ్చే భూమి.
బాలోతా ఇనాం : భూమిలేని నిరుపేద దళితులకు ప్రభుత్వం ఇచ్చే భూమి.
సర్ఫేఖాస్ : నిజాం నవాబు సొంత భూమి
సీలింగ్ : భూమి యొక్క గరిష్ఠ పరిమితి.
సర్వే నంబర్: భూముల గుర్తింపు కోసం కేటాయించేది.
నక్షా: భూముల వివరాలు తెలిపే చిత్రపటం.
కబ్జాదార్: భూమిని తన ఆధీనంలో ఉంచుకుని అనుభవించే వ్యక్తి.
ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ): భూమి స్వరూపాన్ని తెలియజేసే ధ్రువీకరణ పత్రం. 32 ఏళ్లలోపు ఓ సర్వే నంబర్ భూమికి జరిగిన లావాదేవీలను తెలియజేసే దాన్ని ఈసీ అంటారు.
ఫీల్డ్ మెజర్‌మెంట్ (ఎఫ్ఎంబీ) బుక్: దీన్నే ఎఫ్ఎంబీ టీపన్ అని కూడా అంటారు. గ్రామ రెవెన్యూ రికార్డుల్లో ఎఫ్ఎంబీ ఒక భాగం. ఇందులో గ్రామంలోని అన్ని సర్వే నంబర్లు, పట్టాలు, కొలతలు ఉంటాయి.
బందోబస్తు: వ్యవసాయ భూములను సర్వే చేసి వర్గీకరణ చేయడాన్ని బందోబస్తు అంటారు.
బీ మెమో : ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్న వ్యక్తి శిస్తు, జరిమానా చెల్లించాలని ఆదేశించే నోటీస్‌ను బీ మెమో అంటారు.
పోరంబోకు: భూములపై సర్వే చేసే నాటికి సేద్యానికి పనికిరాకుండా ఉన్న భూములు. ఇది కూడా ప్రభుత్వ భూమే.
ఫైసల్ పట్టీ: బదిలీ రిజిస్టర్
చౌఫస్లా : ఒక రెవెన్యూ గ్రామంలో ఒక రైతుకు ఉన్న వేర్వేరు సర్వేనంబర్ల భూముల పన్ను ముదింపు రికార్డు.
డైగ్లాట్ : తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో ముద్రించిన శాశ్వత ఏ-రిజిస్టర్.
విరాసత్/ఫౌతి: భూమి యొక్క యజమాని చనిపోయిన తర్వాత అతడి వారసులకు భూమి హక్కులు కల్పించడం.
కాస్తు : సాగు చేయడం
మింజుములే : మొత్తం భూమి.
మార్ట్‌గేజ్ : రుణం కోసం భూమిని కుదవ పెట్టడం.
మోకా : క్షేత్రస్థాయి పరిశీలన(స్పాట్ ఇన్‌స్పెక్షన్).

పట్టాదారు పాస్ పుస్తకం : రైతుకు ఉన్న భూమి హక్కులను తెలియజేసే పుస్తకం.
టైటిల్ డీడ్: భూ హక్కు దస్తావేజు, దీనిపై ఆర్డీవో సంతకం ఉంటుంది.
ఆర్వోఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) : భూమి యాజమాన్య హక్కుల రిజిస్టర్.
ఆర్ఎస్సార్: రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్ లేదా శాశ్వత ఏ రిజిస్టర్.
పర్మినెంట్ రిజిస్టర్ : సర్వే నంబర్ల వారీగా భూమి శిస్తులను నిర్ణయించే రిజిస్టర్. సేత్వార్ స్థానంలో దీన్ని ప్రవేశపెట్టారు.
సేత్వార్ : రెవెన్యూ గ్రామాల వారీగా మొదటి సారి చేసిన భూమి సర్వే వివరాలు, పట్టాదారుల వివరాలు తెలిపే రిజిస్టర్. ఇది 1953 దాకా అమలులో ఉంది. తర్వాత, ఖాస్రా పహాణీ అందుబాటులోకి వచ్చింది.
సాదాబైనామా భూమి క్రయ విక్రయాలకు సంబంధించి తెల్లకాగితంపై రాసుకొనే ఒప్పంద పత్రం.
దస్తావేజు : భూముల కొనుగోళ్లు, అమ్మకాలు, కౌలుకు ఇవ్వడం లాంటి ఇతరత్ర లావాదేవీలను తెలియజేసే పత్రం.
ఎకరం : భూమి విస్తీర్ణం కొలమానం. 4840 చదరపు గజాల స్థలంగానీ, 100 సెంట్లు.



(ఒక సెంటుకు 48.4 గజాలు) గానీ, 40గుంటలు (ఒక గుంటకు 121 గజాలు)ను ఎకరం అంటారు. ఆంధ్రా ప్రాంతంలో సెంటు, తెలంగాణలో గుంట అని అంటారు.

అబి : వానకాలం పంట
ఆబాది : గ్రామకంఠంలోని గృహాలు లేదా నివాస స్థలాలు
అసైన్‌మెంట్ : ప్రత్యేకంగాకేటాయంచిన భూమి
శిఖం : చెరువు నీటి నిల్వ ఉండే ఏరియా విస్తీర్ణం
బేవార్స్: హక్కుదారు ఎవరో తెలియకపోతే దాన్ని బేవార్స్ భూమి అంటారు.
లిదో ఫసల్ : రెండు పంటలు పండే భూమి
ఫసలీ : జులై 1నుంచి 12 నెలల కాలన్ని ఫసలీ అంటారు.
నాలా : వ్యవసాయేతర భూమి
ఇస్తిఫా భూమి : పట్టదారు స్వచ్ఛందంగా ప్రభుత్వపరం చేసిన భూమి
ఇనాం దస్తర్‌దాన్: పొగడ్తలకు మెచ్చి ఇచ్చే భూమి
ఖాస్రాపహానీ: ఉమ్మడి కుటుంబంలో ఒక వ్యక్తి పేరుమీద ఉన్న భూ రికార్డులను మార్పు చేస్తూ భూమి పట్టా కల్పించిన పహాణీ.
గైరాన్ : సామాజిక పోరంబోకు భూమి.
యేక్‌రార్‌నామా : ఇరు గ్రామాల పెద్దల నుంచి సర్వేయర్ తీసుకునే గ్రామాల ఒప్పందం.

## నీట్ స్కాం లో మెడిసిన్ విద్యార్థులు అరెస్ట్..

అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం):
నీట్ యూజీ 2024 పేపర్ లీకేజీ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకున్న సీబీఐ తాజాగా మరో ఇద్దరిని అరెస్టు చేసింది. వీరిద్దరూ మెడిసిన్ విద్యార్థులు కావడం గమనార్హం. వీరిని కుమార్ మంగళం బిష్ణోయ్, దీపేందర్ శర్మలుగా గురించారు. వీరు రాజస్థాన్‌లోని భరత్‌పూర్ మెడికల్ కళాశాలలో చదువుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఝూరAండ్‌లోని హజారీబాగ్‌లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి చెందిన ట్రంక్ పెట్టె నుంచి నీట్ పేపర్‌ను తస్కరించాడన్న కేసులో 2017 బ్యాచ్ ఎన్ఐటీ జంషెడ్‌పూర్ సివిల్ ఇంజినీర్ పంకజ్ కుమార్ అలియాజ్ ఆదిత్యను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇతడికి వీరిద్దరు సహకరించారనే ఆరోపణలతో అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు అరెస్టు చేసిన వారి సంఖ్య 21కి చేరింది. కాగా.. ఎన్‌టీఏ ఆధ్వర్యంలో మే 5న నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా 4,570 కేంద్రాల్లో దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. అయితే.. 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం. అంతేకాకుండా ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన పలువురు విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు రావడం అనుమానాలకు దారితీసింది. ఈ కేసులో ఇటీవల నలుగురు ఎంబీబీఎస్ విద్యార్థులను అరెస్టు చేసిన రెండు రోజుల వ్యవధిలోనే మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

## వీధి కుక్కల నుంచి రక్షించండి..

కుత్బుల్లాపూర్, సూర్యవాస్తవం:
కుక్కల బారి నుండి తమ ప్రాణాలు కాపాడండి అంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కరు చిన్నారులు. కుత్బుల్లాపూర్ నియోజవర్గం,కొంపల్లి లోని పలు కాలనీల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ...దొరికిన వాళ్ళని వేటాడుతున్నాయి. ఎన్ని సార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని, కొంపల్లి మున్సిపల్ కమిషనర్,చైర్మన్ ల పై చర్యలు తీసుకోవాలని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు పలు కాలనీలకు చెందిన చిన్నారులు. ఇంత మంది పిల్లలు ఒక్కసారిగా పోలీస్ స్టేషన్ కు రావడం చూసి అధికారుల తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో ప్రజలు బైటికి రానంత గా కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని,వాటి బారీ నుండి తమకు రక్షణ కల్పించాలని ఎన్నో సార్లు మున్సిపల్ అధికారులకు తెలిపిన...కనీస జాగ్రత్తలు తీసుకోకుండా అలసత్వం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు చిన్నారులు. ఇలాంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని,అలాగే సిఎం రేవంత్ రెడ్డి అంకుల్,కమిషనర్ అంకుల్,స్థానిక ఎమ్మెల్యే వివేక్ అంకుల్ తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్లకార్డులు ప్రదర్శించారు.

## గద్వాల బిఆర్ఎస్ పగ్గాలు గొంగల రంజిత్ కి..? అధిష్టానం మొగ్గు..

గద్వాల్ సూర్యవాస్తవం:
గద్వాల్ నియోజకవర్గం లో ఇప్పటికే రంజిత్ ప్రతి గ్రామాలలో తన కేడర్ను ఏర్పాటు చేసుకొని తనకంటూ ఒక స్థాయిని క్రియేట్ చేసుకుని అధికారం మన జాతుల్లో ఉండాలని నిత్యం ప్రజల్లో ఉండే నాయకులు రంజిత్ కుమార్ గారు. అధిష్టానం రంజిత్ గారికి మొగ్గు చూపే



అవకాశం ఉంది కాబట్టి తీవ్రస్థాయిలో కార్యకర్తలు కూడా టిఆర్ఎస్ పార్టీలో చేరడానికి సిద్ధమైనట్టు తెలుస్తోంది. సమాచారం కూడా ఉంది, టిఆర్ఎస్ గద్వాల్ నియోజకవర్గం పగ్గాలు రంజిత్ చేతికి వెళితే కచ్చితంగా మళ్ళీ వచ్చే ఎలక్షన్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే గా అవకాశం ఉంది. కేసీఆర్ గారు కేటీఆర్ గారు కూడా సముఖంగా ఉన్నట్టు సమాచారం. రంజిత్ త్వరలో టిఆర్ఎస్ పార్టీలో చేరి గద్వాల్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జిగా ఉంటూ రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీని గద్వాల నియోజకవర్గంలో జెండా ఎగరేస్తాడని సమాచారం.

## సైబరాబాద్‌లో ఇన్‌స్పెక్టర్‌ల బదిలీలు..

### సిఐ కె.ప్రతాప్ లింగంకు ఉమన్ సేఫ్టీ వింగ్

హైదరాబాద్ సిటీ: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఇన్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ సీపీ అవినాష్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. కూకట్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసులును సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు, సెంట్రలైజ్డ్ కాల్‌డాటా అనాలసిస్‌లో పనిచేస్తున్న పి.సతీష్‌ను దుండిగల్ పోలీస్ స్టేషన్‌కు, దుండిగల్ పోలీస్‌చస్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శంకరయ్యను సైబర్‌క్రైం పోలీస్ స్టేషన్‌కు, సైబరాబాద్ వీఆర్‌లో పనిచేస్తున్న కె.ప్రతాప్ లింగంను ఉమన్ సేఫ్టీ వింగ్‌కు, ఉమన్ సేఫ్టీవింగ్‌లో పనిచేస్తున్న ముత్తుయాదవ్‌ను కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు, రాజేంద్రనగర్ డీఐ చంద్ర గంగాధర్‌ను బాలానగర్ సీసీఎస్‌చకు బదిలీ చేశారు.
అలాగే... సీసీఎస్ బాలానగర్‌లో పనిచేస్తున్న సీహెచ్ రాజును సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌కు, సైబరాబాద్ వీఆర్‌లో పనిచేస్తున్న పి.రాజే ను క్యాట్‌కు, సైబరాబాద్ వీఆర్‌లో పనిచేస్తున్న ఎస్.విజయ్‌ను రాయదుర్గం డీఐగా, సైబరాబాద్ వీఆర్‌లో పనిచేస్తున్న ఎస్.కనకయ్యను జీడిమెట్ల డీఐగా, మైలార్‌దేవ్‌పల్లి డీఐగా పనిచేస్తున్న గొల్ల తిమ్మన్నను బాచుపల్లి డీఐగా, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న కటకం శ్రీనివాస్‌ను మైలార్‌దేవ్‌పల్లి డీఐగా బదిలీ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు.

## పెద్ద ఎత్తున నకిలీ బంగారు బిస్కట్స్ ను పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు..

బాలానగర్ :
నకిలీ బంగారు బిస్కట్స్ ను అసలు బంగారు బిస్కట్స్ నమ్మించి అమ్మడానికి ప్రయత్నిస్తున్న 3 సభ్యుల ముఠా ను %ూూ% బాలానగర్ టీం మరియు జీడిమెట్ల పోలీసులు పట్టుకుని వారి వద్దనుండి 100 నకిలీ బంగారు బిస్కట్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటిని కొనడానికి 27



లక్షలు సమకూర్చుకుని వచ్చిన వారు కూడా వారితో ఉన్నారు. అదే సమయంలో %ూూ% పోలీసులు దాడి చేసి ముఠాను పట్టుకోడం తో కొనడానికి వచ్చిన బాధితులు పెద్ద మొత్తం లో డబ్బు పోకుండా రక్షించినదుకు %ూూ% పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ముఠా సభ్యులు ఇంతకు ముందు కూడా ఇలాంటి నేరాలకు పాటుపడం జరిగింది. యాశాల కామేశ్వర రావు, సరస్వతి నగర్ ఉప్పల్ వేముల పుల్లా రావు, గోరంట్ల, గుంటూరు బత్తుల సాంబశివరావు, నాగిరెడ్డి పాలెం బెల్లంకొండ గుంటూరు. ఈ ముఠా ఇంకా ఎంతమందిని మోసం చేసింది అనే కోణం లో పోలీసు విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

## పత్తికొండలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

పత్తికొండ టౌన్ ( సూర్య వాస్తవం) :



పత్తికొండ పట్టణంలోని స్థానిక సాయిబాబా దేవాలయంలో ఆదివారం నాడు ఘనంగా గురు పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .తెల్లవారుజామున సేదు హారతి తో ప్రారంభమైన గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం దేవాదాయ కమిటీ సభ్యులైనటువంటి ఎస్ రామచంద్ర రెడ్డి ,ఎస్ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుండి భక్తులకు అన్నదానము నిర్వహించారు . ఈ గురు పౌర్ణమిని పట్టణ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలో పట్టణ ప్రజలు, కమిటీ సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు.

## విశాఖ కార్పొరేషన్‌లో వైసీపీ ఖాళీ...!

### ఆపరేషన్.. ఆకర్ష్ షురూ.. దూకుడుగా టీడీపీ నేతలు ఫలిస్తున్న ఆపరేషన్

విశాఖపట్నం,సూర్య వాస్తవం:
తెలుగుదేశం పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టింది.. అందుకు తొలివేదిగా విశాఖ కార్పొరేషన్ ను ఎంచుకుంది. వైసీపీ నేతలకు గాలం ఏసే పనిలో టీడీపే యంత్రాంగం తలమునకలై ఉంది.. విశాఖపట్నం




కార్పొరేషన్ లో తొలిబోణీ నమోదు కానుంది..
విశాఖ కార్పొరేషన్‌లో వైసీపీ దాదాపుగా ఖాళీ అయ్యే పరిస్థితి తలెత్తింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే పెద్ద ఎత్తున కార్పొరేటర్లు టీడీపీ, జనసేనల్లో చేరారు. ఇప్పుడు మరికొంత మంది టీడీపీలో చేరారు. తాజాగా పదమూడు మంది వైసీపీ, ఒక ఇండిపెండెంట్ కార్పొరేటర్ టీడీపీలో చేరారు. మరో పది మంది కార్పొరేటర్లు మంగళవారం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరే అవకాశం ఉంది. ఇప్పుడు కార్పొరేషన్‌లో వైసీపీకి ఇరవై మంది కార్పొరేటర్ల మద్దతు కూడా లేదు.మేయర్ ను రాజీనామా చేయాలని కార్పొరేటర్లు డిమాండ్ చేసే అవకాశం ఉంది. గతంలో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనల ప్రకారం నాలుగేళ్ల వరకూ అవిశ్వాస తీర్మానం పెట్టకూడదు. కానీ ఇప్పుడు ప్రభుత్వం దాన్ని సవరించడానికి అవకాశం ఉంది. మెజార్టీ మున్సిపాల్టీల్లో వైసీపీ క్యాడర్ అంతా పక్క చూపులు చూస్తూం డటంతో.. చట్టం మార్చి అవిశ్వాసాలను పూర్తి చేసి.. స్థానిక సంస్థల్లో టీడీపీ నేతలకు పదవులు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. ఇది ఇలా ఉండగా... ఇక్కడి వ టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం 12 మంది వైకాపాకు కార్పొరేటర్లు టీడీపీ, జనసేన పార్టీలలోకి జాయిన్ అయ్యారు.ఈ సంధర్భంగా వారికి రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాజీ మంత్రి వర్యులు, %మీూా% గంటా శ్రీనివాసరావు, శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ, శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాసరావు , మాజీ శాసనసభ్యులు పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, %+ఎవీజ% టీడీపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు , పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడంతో పాటు.. వారిని పార్టీ క్రియాశీలక కార్యక్రమాల్లో పాల్గొని టీడీపీ ని మరింత బలోపేతం చేయాలాని కోరారు.

## సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి: తులసీ రెడ్డి

వేంపల్లి సూర్య వాస్తవం:
ఏపీలో ప్రస్తుతం రాజకీయ సినిమా నడుస్తోందని.. ఇద్దరు సవతుల ముద్దుల మొగుడు రసవత్తరంగా సాగుతోందని ఏపీ మీడియా ఛైర్మన్ డాక్టర్



ఎన్. తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డిల ముద్దుల మొగుడు అని అన్నారు. ఏపీకి రావాల్సింది కొండంత, ఇచ్చింది గోరంత అని అన్నారు. గత పదేళ్లలో విభజన హామీలు అమలు చేసి ఉంటే ఏపీ స్వర్ణాంధ్ర అయ్యేదని అన్నారు. ప్రత్యేక హోదాకు బీజేపీ పంగనామాలు పెట్టిందని విమర్శించారు. పార్లమెంటులో ఇచ్చిన ప్రధాన హామీలేవీ అమలు కాలేదని.. వైసీపీ, అధికారంలోకి వచ్చినా విభజన హామీలను నెరవేర్చుకోలేకపోయారని ఆరోపించారు.విభజన వరాలను నెరవేర్చే దిశగా చంద్రబాబు అడుగులు వేయాలి. సకాలంలో ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు అమలుకు చంద్రబాబుకు ధన్యవాదాలు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పాలనలో రాష్ట్రం రావణకాష్టంగా మారడం వల్లే చిత్తుచిత్తుగా జనం ఓడించారు. చంద్రబాబు పాలనలో కూడా శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అని అన్నారు.

# వరద బాధితులకు న్యాయం చేయండి

సూర్యవాస్తవం, పశ్చిమగోదావరి:
మండలంలో పెద్దవాగు ప్రాజెక్టు వలన నష్టపోయిన వరద బాధితులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

మండలంలోని అల్లూరి నగర్, మేడేపల్లి, మాదారం, ఉదయ్ నగర్ తదితర గ్రామాలలోని పెద్దవాగు ప్రాజెక్ట్ వరద బాధితులను జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, స్థానిక నాయకులతో కలిసి ఆదివారం ఆయా గ్రామాల్లో పర్యటించారు. వరద వలన తీవ్రంగా నష్టపోయారని ఇల్లు పంటలు పశువులు మేకలు ఇంటి సామాగ్రితో అనేక విధాలుగా నష్టపోయారని వాపోయారు. అనేక చోట్ల రహదారులు తెగటం, విద్యుత్ స్తంభాలు పడిపోవడం వలన బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేకపోవటం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఓవైపు గోదావరి వరదలు మరోవైపు వాగుల వరదల వలన ప్రతి ఏడాది విలీన మండలాల్లో వేల కుటుంబాలు నష్టాన్ని చవిచూస్తున్నాయన్నారు. ప్రభుత్వం వారికి శాశ్వత పరిష్కారం చూపించనంతవరకు వారికి ఆ కష్టాలు తప్పవు అన్నారు. గత పాలకులు సరైన క్రమంలో ప్రాజెక్టుల మరమ్మతులు చేపట్టినట్టయితే పలు గ్రామాలకు నష్టం జరగకుండా ఉండేదన్నారు. ప్రాజెక్టు ప్రభావం ఎక్కువ ఆంధ్రాలో ఉండటం వలన గత పాలకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూసి ఉంటే ఈరోజు ఇంతటి నష్టం జరిగేది కాదన్నారు. గత ప్రభుత్వం కనీసం ప్రాజెక్టుల వైపు చూసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మండల ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి అన్నారు. అనంతరం వరద బాధితులకు మేడేపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి వారికి కల్పించిన సౌకర్యాలను చూశారు . అలాగే పునరావాస కేంద్రాల్లో ఆహారం అందిస్తున్న తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన పాటు పునరావాసం కల్పించాలన్నారు. ఇళ్ల నష్ట పరిహారం కూడా అందించి పునరాస ప్రాంతంలో నిర్వాసితులకు ఉపాధి చూపించాలన్నారు.

గోదావరి వరద పరిశీలన : అంతకంతకూ పెరుగుతున్న గోదావరి వరదను రుద్రంకోట వెళ్లే రహదారిలో పరిశీలించారు. గతంలో కూడా అనేకమార్లు గోదావరి వరదల వలన నష్టపోయారని అన్నారు. ఎటువంటి నష్టం



ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసాని ఇచ్చారు. అలాగే పోలవరం నిర్వాసితులకు వెంటనే న్యాయం చేయాలని అన్నారు.ప్రతి ఏడాది గోదావరి వరదల వలన పోలవరం నిర్వాసితులైన విలీన మండలాల ప్రజలు ఆర్థికంగా ఎంతో నష్టపోవడంతో పాటు వృద్ధులు చిన్నపిల్లలు గర్భిణీలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వటంతో చేకూరకుండా ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిస రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, కుకునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఐతా సురేష్, పిట్ట వీరయ్య, వర్క శ్యామల, పాపారావు, అర్జున్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలు బట్టబయలు!!

మొదటిపేజీ తరువాయి..

రూ.1,639.43 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఇందులో రూ.840.67 కోట్లు మాత్రమే వైసీపీ ప్రభుత్వం విడుదల చేసి.. మిగతా రూ.798.76 కోట్లు దారి మళ్లించేసింది. రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద ఈ పథకాలకు ఇవ్వాల్సిన రూ.574.71 కోట్లు కూడా ఇవ్వలేదు. ఈ కారణంగా అనేక ప్రాజెక్టుల పనులు పెండింగ్ లో ఉండిపోయాయి. అలాడే లక్షలోపు జనాభా గల 50 పట్టణాల్లో కూడా తాగునీటి సరఫరా ప్రాజెక్టుల కోసం చేపట్టిన ప్రాజెక్టుకు రూ.5,350.62 కోట్లు అవసరం. ఇందులో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు ఇచ్చిన రూ.333.76 కోట్ల రుణంలో రూ.89.47 కోట్లు మళ్లించేశారు. మిగిలిన నిధుల్లో రూ.244.29 కోట్లలో కాంట్రాక్టర్‌లకు రూ.103 కోట్ల బిల్లులు చెల్లించారు. మరో రూ.90 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వలేదు. దీంతో రూ.3,487 కోట్ల రుణం ఇస్తామని చెప్పిన ఏషియన్ బ్యాంకు రూ.333.76 కోట్లు మాత్రమే ఇచ్చింది.జలజీవన్ మిషన్ పథకం కింద గ్రామాల్లో ప్రతి ఇంటికీ నీటి కనెక్షన్ ఇచ్చేందుకు.. కేంద్ర ప్రభుత్వం తన 50 శాతం వాటా నిధులలో గత ఐదేళ్లలో రూ.10,978.18 కోట్లు కేటాయించింది. కానీ మిగిలిన 50 శాతం రాష్ట్ర వాటా నిధులు జగన్ ప్రభుత్వం అరకొర నిధులు ఇచ్చింది. ఈ కారణంగా కేంద్రం కూడా రూ.2,254.89 కోట్లు మాత్రమే విడుదల చేసింది. ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాలో రూ.1,630.36 కోట్లు ఇచ్చి చేతులు దులిపేసుకుంది. పూర్తి చేసిన పనులకు రూ.500 కోట్లకుపైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.గ్రామాల్లో రహదారుల అభివృద్ధి ప్రాజెక్టును రూ.5,026 కోట్ల బ్యాంకు రుణ సాయం ఆధారంగా ప్రారంభించారు. దీన్ని కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ప్రభుత్వ వాటా కింద ఇవ్వాల్సిన రూ.1,608 కోట్లలో కేవలం రూ.490 కోట్లే ఇచ్చింది. జగన్ ప్రభుత్వ తీరుతో బ్యాంకు కూడా ఇవ్వాల్సిన రూ.3,418 కోట్ల రుణంలో రూ.908 కోట్లు మాత్రమే ఇచ్చింది. రహదారుల ప్రాజెక్టులలో రూ.680 కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది వైసీపీ ప్రభుత్వం. ఈ కారణాల వల్ల రహదారుల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి.



# సభాసమరానికి వేళయింది

మొదటిపేజీ తరువాయి..

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం పసుపు రంగు దుస్తులు, సైకిల్ గుర్తు కండువాలతో అసెంబ్లీకి రావాలని టీడీఎల్పీ సూచించింది. గత ప్రభుత్వ పాలన తీరుపై ఇప్పటికే నాలుగు శ్వేతపత్రాలను విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మరో మూడు రానున్నాయి.
కాగా సార్వత్రిక ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితమయింది..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. దాంతో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదు. మరోవైపు గెలిచిన 11మందిలో ఒకరిద్దరు మినహా మిగిలిన వారందరూ జూనియర్లే. దీంతో కూటమి పార్టీ నేతల నుంచి కీలక అంశాలపై చర్చించేందుకు సిద్ధమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. బడ్జెట్ ప్రవేశపెడుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై..శాసనసభ వేదికగానే ప్రశ్నిస్తామని వైసీపీ ప్రకటించింది. అందులో భాగంగానే శాసనసభ సమావేశాలకు హాజరై తమ గొంతును వినిపించేందుకు వైసీపీ అధినేత




పత్రాలను అసెంబ్లీ సమావేశంలో విడుదల చేయనున్నారు. అటు ప్రభుత్వం కూడా అసెంబ్లీ వేదికగా వైసీపీని ఇరుకున పెట్టేందుకు..వ్యూహాలు రచిస్తోంది. జగన్ హయాంలో లెక్కలేనంతగా ఆర్థిక దోపిడి, విధ్వంసం జరిగిందని ఆరోపిస్తున్న టీడీపీ..వాటిని అసెంబ్లీలో ప్రజెంట్ చేసి విచారణకు ఆదేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై ఇప్పటికే నాలుగు శ్వేతపత్రాలను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం..మరో మూడు వైట్‌పేపర్స్‌ను సభలోనే ప్రవేశపెట్టనుంది. శాంతిభద్రతలు, మద్యం, ఆర్థిక శాఖల శ్వేతపత్రాలపై సభలోనే చర్చ పెట్టనున్నారు..ముఖ్యమంత్రి చంద్రబాబు. అలాగే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుతో పాటు కీలక బిల్లులు ఈ సమావేశాల్లో చర్చకు వచ్చే కామెంట్స్‌కు జగన్ ఏ విధంగా కౌంటర్ ఇస్తారన్నది ఆసక్తిగా మారింది. మరోవైపు వైసీపీలా కాకుండా హుందాగా రాజకీయాలు చేస్తామని ఇప్పటికే ప్రకటించారు సీఎం చంద్రబాబు. దీంతో కూటమి ఎమ్మెల్యేలు జగన్‌పై పరిధి దాటి విమర్శలు చేయకుండా చూడాల్సిన బాధ్యత చంద్రబాబుపైనే ఉంది. సార్వత్రిక ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అసెంబ్లీలో తొలిసారిగా కూటమి ప్రభుత్వాన్ని ఢీకొట్టనుంది. ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కకపోవడంతో వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరయ్యే అవకాశం లేదన్న చర్చ జరుగుతున్న వేళ.. వాటికి చెక్‌పెట్టింది ఆ పార్టీ. అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వంతో అమితుమీ తేల్చుకోవడంతో పాటు రాష్ట్రంలోని తన ఎమ్మెల్యేలతో కలిసి సిద్ధమవుతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని భావిస్తున్నారు..వైసీపీ అధినేత. రాష్ట్రంలో నెలకున్న తాజా రాజకీయ పరిణామాలు, వైసీపీ నేతలు-శ్రేణులపై జరుగుతున్న దాడులపై అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని నిలదీయాలని జగన్ భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలను అసెంబ్లీలో గవర్నర్ ముందు వివరించాలని వైసీపీ భావిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై గవర్నర్ ప్రసంగం జరుగుతున్న సమయంలోనే నిరసన తెలపాలని వైసీపీ అధినేత డిసైడ్ అయ్యారు. దాడులకు నిరసనగా గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకుంటామని ప్రకటించారు.

## భారీ వర్షాలకు గోస్తాని నది ఉగ్రరూప..

పశ్చిమ గోదావరి జిల్లా/ పెనుమంట్ర, సూర్యవాస్తవం:
గోస్తాని నది ఉగ్ర రూపం దాల్చడం తో.... జుత్తిగ గ్రామం లో ని శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గర్భాలయం , నత్తరామేశ్వరం ఆలయాల్లో కి వరద నీరు చేరింది..



వరద ఉధృతి కి పంట పొలాలు , నారుమడులు నీట మునిగాయి. మముడూరు గ్రామం లో ఉధృతం గా గోస్తానీ నది ప్రవహిస్తుంది. నదీ మధ్యలో తూడు పేరుకు పోవడం తో మల్లిపూడి , నత్తరామేశ్వరం గ్రామాల మధ్య గోస్తాని నది నీటి ప్రవాహం నిలిచిపోయింది. చెట్లు విరిగి విద్యుత్ స్తంభాలు పై పడి విద్యుత్ కి సరఫరాకు అంతరాయం కకిగింది. కొన్ని చోట్ల గ్రామాల్లో నిలిచిన వర్షపు నీరుతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది.సెల్ ఫోన్ సిగ్నల్స్ సరిగా లేకపోవడం తో ఇంటర్ నెట్ , ఫోన్ కాల్స్ సేవలు నిలిచిపోయాయి. గ్రామాల్లో రోడ్లు ధ్వంసం అయ్యాయి..

## అధైర్య పడొద్దు,, దర్యాప్తు జరుగుతోంది

### ఇంకా కారణాలుంటే చెప్పండి
### ఎంపీడీవో కుటుంబ సభ్యులతో కృష్ణా జిల్లా ఎస్పీ భరోసా

కృష్ణా జిల్లా, సూర్యవాస్తవం:
గత కొద్ది రోజులుగా అదృశ్యమైన పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవో మండల వెంకట రమణారావు కుటుంబాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ



ఆర్ గంగాధర్ రావు పరామర్శించారు. పెనమలూరు మండలం కానూరులో నివాసం ఉంటున్న ఎంపీడీవో ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలని,ఎంపీడీవో కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన అదృశ్యానికి గల కారణాలు, ఇంకా ఇతర సమస్యలను తెలుసుకున్నారు. ఎంపీడీవో కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని, దిగులు పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.

## గురు పౌర్ణమి సందర్భంగా మొక్కలు నాటిన ఆస్పరి శ్రీనివాసులు ....

పత్తికొండ టౌన్, (సూర్య వాస్తవం):
పత్తికొండలో పట్టణంలోనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసులు తనయుడు వీరాంజనేయులు తన జన్మదిన రోజున, గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు బీసీ బాలికల హాస్టల్ లో మొక్కలు



నాటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము దీపిక, జూనియర్ కాలేజ్ లెక్చరర్ వీరేశప్ప,రాతన సర్పంచ్ రాచప్ప,కళాకారుడు జాతీయ నంది అవార్డు గ్రహీత లక్ష్మీనారాయణ స్వామి,ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ యూనియను జిల్లాకార్యదర్శి గౌస్, పంచాయతీ కార్యదర్శి ఆదోని,తుగ్గలి టీడీపీ మండల కన్వీనర్ తిరుపాల్,మాజీ ఎంపిటిసి తుగ్గలి వెంకటేష్,తుగ్గలి బెస్త కృష్ణ,ప్రసాద్ గౌడ్,ఉపాధ్యాయులు సుధాకర్,హేమంత్ ఆచారి,వీరాంజనేయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్రపతి పాలన అడగటానికి సిగ్గుండాలి: నాగబాబు

అమరావతి సూర్య వాస్తవం:
ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని అడగటానికి వైసీపీ అధినేత జగన్ కు



సిగ్గుండాలని జనసేన నేత నాగబాబు మండిపడ్డారు. గత ప్రభుత్వంలో నేరాలకు పాల్పడిన వైసీపీ నేతలు తప్పించుకోలేరని హెచ్చరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొత్తలో తాము ఆ ప్రభుత్వం చేసే అప్రజాస్వామిక కార్యక్రమాలపై స్పందించేందుకు ఆరునెలలు అవకాశం ఇచ్చామన్నారు. ఇప్పుడు తాము అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే వైసీపీ నేతలు రెచ్చిపోతున్నారని విమర్శించారు.

## ఏపీ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో పార్లమెంట్‌లో వివరిస్తాం

పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం జరిగిందని.. ఏ విధంగా బడ్జెట్ సమావేశాల్లో ముందుకు వెళ్లాలనే అంశంపై చర్చ జరిగిందని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. అఖిలపక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తమ వైపు నుంచి అన్ని సలహాలు ఇచ్చామని.. 2024 ఎన్నికల్లో టీడీపీ అద్భుతమైన విజయం సాధించిందన్నారు. రాష్ట్రం నుంచి 21 ఎన్డీఏ ఎంపీలు ఉంటే అందులో 16 మంది టీడీపీ ఎంపీలు ఉన్నారని చెప్పారు. ఎంపీలు నియోజకవర్గం సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. రాష్ట్ర ఆర్థిక అంశాలపై అసెంబ్లీలో వైట్ పేపర్ విడుదల చేస్తున్నారని.. దాన్ని పార్లమెంట్‌కు కూడా వివరిస్తామన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో పార్లమెంట్‌లో వివరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సపోర్ట్ అడుగుతామనేది పార్లమెంట్ వేదికగా ప్రజలకు తెలుస్తుందన్నారు. అమరావతి,పోలవరం పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామని ఎంపీ తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు సిద్ధంగా లేమని సీఎం చంద్రబాబు చెప్పారని.. అమరావతి అభివృద్ధి, రోడ్ల నిర్మాణం ఇతర అంశాలపై పార్లమెంటులో చర్చిస్తామన్నారు.

# గిరిరాజ్ సింగ్ ఖబడ్దార్ : గిరిరాజ్ సింగ్ కు టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ నేత హెచ్చరిక

హిందూపురం టౌన్ జులై 22. (సూర్య వాస్తవం).

హిందూపురం తన కార్యాలయం లో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వాఖ్యలను ఖండించారు. ముస్లింలను దేశంలో ఉండనివ్వడమే పెద్ద తప్పు: కేంద్రమంత్రి. 1947లో విభజన తర్వాత ముస్లింలను భారత్లో ఉండనివ్వడమే తప్పు అని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మన పూర్వీకులు మత ప్రాతిపదికన దేశాన్ని విభజిస్తే ముస్లింలను ఇక్కడ ఎందుకు ఉండనిచ్చారని ప్రశ్నించారు. అప్పుడే వాళ్లను పాకిస్తాన్ కు పంపించాల్సిందన్నారు. 'ముస్లింలను దేశంలో ఉండనివ్వడం మన దౌర్భాగ్యం, లేకపోతే పరిస్థితి వేరేలా ఉండేది' అని పాంచజన్య వీక్లీ మ్యాగజైన్లో ఆయన కథనం రాశారు. ఈ వాఖ్యలకు దీటుగా అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ గిరిరాజ్ సింగ్ ,ఖబడ్దార్ భారత దేశం నీ అబ్బ జాగీరు కాదని హిందువులు ముస్లిం లు సిక్కులు దళితులు బౌద్ధులు క్రైస్తవులు అన్ని మతాల వారు భారత దేశం కోసం ప్రాణ త్యాగాలు చేశారని 8లక్షల ముస్లిం అమరవీరుల రక్తం ఈ నేలలో ఇంకిన తర్వాతే ఈ మాతృభూమి బానిస సంకెళ్లు తొలగాయని 700 రాజ్యాలు కొన్ని పాకిస్తాన్ లో 500 కు పైగా రాజ్యాలు భారత దేశంలో



విలీనం అయ్యాయని కొందరు దేశ ద్రోహుల వల్ల దేశం మూడు ముక్కలై అత్యధిక భాగం పాకిస్తాన్ బంగ్లాదేశ్ లు ఏర్పడ్డాయని భారత దేశం మత ప్రాతిపదిక న విభజించి ఉంటే ఒక మత రాజ్య%శీ%గా ఉండేదని ప్రజా స్వామ్య సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్య%శీ%గా భారత దేశం ప్రపంచ దేశాల్లో అతి పెద్ద ప్రజా స్వామ్య దేశం అని తెలియక పోవటం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు ముస్లిం దేశభక్తులకు భారత దేశం పై మమకారం దేశభక్తి జాతీయ సమైక్యత దేశ సుస్థిరత దేశ అభివృద్ధి గురించి పాఠాలు బ్రిటిష్ వారికి క్షమాభిక్ష లు వ్రాసిన వారి నుండి నేర్వాల్సిన అవసరం లేదని 40 కోట్ల ముస్లిం లు అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ భారత దేశం కోసం ప్రాణ త్యాగాలు చేయటానికి సిద్ధం గా ఉంటారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు హెచ్చరించారు

## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

–సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్న తీరుపై ఆరా

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం):
జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదివారం నాడు పరిశీలించారు.స్థానిక పోలీస్



కన్వెన్షన్ హాల్, పోలీస్ కాంప్లెక్స్, పోలీస్ పెట్రోల్ బంకు, వాటర్ ప్లాంటు, డాగ్ స్క్వాడ్, జిమ్, ఇండోర్ స్టేడియం, సిపిసి క్యాంటీన్, రామాలయం, షాదీఖానా, ఈసర్వైలెన్స్ సెంటర్ , పిసిఆర్, సైబర్ సెల్ , డయల్ – 100 లను సందర్శించారు.ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో మాట్లాడి కార్యక్రమాలు అమలవుతున్న తీరుపై ఆరా తీశారు. సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఆర్ ఐ లు రాముడు, మధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, తదితరులు వెళ్లారు.

## పత్తికొండ నియోజకవర్గ సమస్యల మీద అసెంబ్లీ సమావేశాల్లో గళం వినిపించండి

**పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి క్రాంతి నాయుడు**

పత్తికొండ రూరల్ ( సూర్య వాస్తవం) :
పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి మరియు సాధికారత కోసం తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కి పత్తికొండ యువత మరియు పత్తికొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ క్రాంతి నాయుడు లేఖ రాశారు. పత్తికొండ నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన యువత కోసం ఉచిత డీఎస్సీ కోచింగ్, బాలికల వసతి గృహం, అన్న క్యాంటీన్, త్రాగునీటి సమస్య, డాక్టర్ల కొరత పైన చర్యలు తీసుకోవాలని కోరారు అలానే



దీర్ఘకాలికంగా వలసల నివారణ కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తీరణ మరియు నిర్మాణాలు, చెరువులు పిల్ల కాలువలు ద్వారా నింపడం, ప్రతి గ్రామంలో డిజిటల్ లైబ్రరీ, కార్పస్ నిధులు, నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వృత్తి విద్యా కోర్సులు, మద్దతు ధర కోసం రియల్ టైమ్ మార్కెట్లు, టమోటా ప్రాసెసింగ్ యూనిట్, ఆటోమొబైల్ అసెంబ్లింగ్ యూనిట్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లాంటి వాటి కోసం రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గం తరుపున ప్రభుత్వాన్ని అడగాలి అని వీటిపైన పని చేయుటకు మీతో పాటు నియోజకవర్గ యువత తో పాటు కలిసి కృషి చేస్తాం అని క్రాంతి నాయుడు తెలియజేశారు.

## గురు పౌర్ణమి సందర్భంగా బాబా దేవాలయాల్లో పూజలు

పామిడి రూరల్( సూర్య వాస్తవం)
కులమతాలకు అతీతంగా కొలిచే శిరిడి సాయిబాబా దేవాలయాల్లో గురు పౌర్ణమి సందర్భంగా పామిడి పట్టణము మండలంలో నా నది ఒడ్డున ఉన్నటువంటి సాయిబాబా దేవాలయం మరియు. పొగురూరు గ్రామం సమీపంలో ఉన్నటువంటి దేవాలయాల్లో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి



సాయిబాబా దేవాలయంలో వేకువజామున 5:00 నుండి స్వామివారికి పలాభిషేకాలు అర్చనలు అభిషేకాలు చేశారు అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు వందలాది మంది భక్తులు బారులు తీరారు ఎందుకంటే హిందూ ముస్లిం. క్రిస్టియన్లకు ఒకటే దేవుడు సబ్గామాలికే కనుక బాబాను దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తాదులు వచ్చారు. వచ్చిన పక్కాదులందరికీ దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారు కమిటీ సభ్యులు భక్తాదులు మాట్లాడుతూ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఈ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం భక్తాదులు ఆధ్వర్యంలో నిర్వహించారునందు. గత కొన్ని సంవత్సరాలుగా వెలిసినటువంటి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు వచ్చిన పక్కాదులు మాత్రం ఇక్కడ సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి రోజు అన్నదానం చేసిన వారి కుటుంబాల్లో ప్రతి సంవత్సరం ప్రతి మెట్టు మెట్టు ఎదుగుతూ కుటుంబాలు సంతోషాలతో ఉంటాయని భక్తుల విశ్వాస నమ్మకం అన్ని ఆనాలలో కెల్లా అన్నదానం చాలా గొప్పది స్వయానా శిరిడి సాయి నాధుడే బిక్షం ఎత్తుకొని వచ్చిన భక్తులకు పకీరు రూపంలో తీర్థ ప్రసాదాలు అందజేసే వారిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. ఈరు ఆలయ.కమిటీ సభ్యులు.. స్థల దాతలు.మల్లేశ్వర్ రెడ్డి చంద్రశేఖర్. భక్తాదులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గురు పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ మడివాల మాచిదేవా విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పూజించారు

హిందూపురం టౌన్ జులై 22 (సూర్య వాస్తవం)
గురు పౌర్ణమి పురస్కరించుకొని, హిందూపురం బైపాస్ రోడ్ నందు మాచిదేవ సర్కిల్ నూతనంగా ఏర్పాటుచేసిన వీరభద్ర స్వరూపుడైన శ్రీ మాచిదేవ విగ్రహానికి, జగద్గురువుగా లింగాయత్ బసవన్న చే కీర్తించబడిన శ్రీ శ్రీ మడివాల మాచిదేవా విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పూజించారు రజక సంఘ నాయకులు దక్షిణ భారతదేశ మాచిదేవ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు మహావీర మాచి దేవా సినిమా నిర్మాత అయిన శ్రీ సిద్దేశ్వర మరియు మాచిదేవ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపకులు మరియు ప్రెసిడెంట్ శ్రీ జనార్ధన, ఉపాధ్యక్షులు గుడ్డం నారాయణప్ప , కార్యదర్శి కొట్నూరు నర్సప్ప , ట్రెజరర్ కల్లూరు వెంకటేశు యువ నాయకులు రామాంజి, నరసింహులు,, పెయింటర్ రాజేష్ హిందూపురం రజక విద్య ఉద్యోగవంతుల సంక్షేమ సంఘం కార్యదర్శి రామ్మోహన్, ముదిరెడ్డిపల్లి రజక ప్రెసిడెంట్ మైలారప్ప మరియు సుబ్బయ్య , నరేష్, కొడిగేపల్లి అగర్బత్తి మూర్తి ,సురేష్ మరియు గోపాల్ ,పూలకుంట లక్ష్మీనారాయణ , చర్లపల్లితదితరులు సెల్ పాయింట్ మల్లికార్జున రామచంద్ర , నర్సింహప్ప పాల్గొని పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు సిద్ధేశ్వర్ మాట్లాడుతూ 12వ శతాబ్దానికి చెందిన మాచిదేవుడు ఆనాటి సమాజంలోని కులమతాలకు అతీతంగా ఆత్మ జ్ఞానాన్ని ప్రబోధించి పదివేల ప్రవచనాలను రచించడం జరిగిందని అటువంటి మహా గురువుని గురు పౌర్ణమి రోజున దర్శించుకుని పూజించుకోవడం ప్రతి ఒక్క రజకుడు మహాభాగ్యముగా భావించాలని పిలుపునిచ్చాడు



## సత్యసాయి బాబా సేవలు స్ఫూర్తిదాయకం

మొదటిపేజీ తరువాయి..

శ్రీ సత్య సాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్ల మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా గురుపౌర్ణమి వేడుకలు ఎంతో పవిత్రంగా జరుపు కుంటు న్నారని, శ్రీ సత్య సాయి బాబా అనుగ్రహం వల్ల తాను ఈ వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. విశ్వాసాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పిన గవర్నర్, విశ్వాసంతో తన కమల పాదాల వద్ద తనను తాను సమర్పించుకున్నప్పుడు, గురువు యొక్క ఆశీర్వాదం లోపలి నుండి వస్తుందని చెప్పారు. భగవాన్ బోధనలు అనంతమైనవి, ఆయన అనుగ్రహంతోనే లోపల నుండి భక్తి ప్రవహిస్తుంది మరియు అది మనస్సును తాకినప్పుడు, మనిషి తన శరీర అనుభూతిని కోల్పోతాడు, సేవను నొక్కి చెబుతూ గవర్నర్ అన్నారు. భగవాన్ 'నర సేవా నారాయణ సేవ' అనే ఆయన సూత్రం ద్వారా ఆచరిస్తున్న ప్రేమ యొక్క సూక్తులు శ్రీ సత్య సాయి మిషన్ను 140 దేశాలకు తీసుకెళ్లగలవని గవర్నర్ అన్నారు, అందరినీ ప్రేమించి అందరికీ సేవ చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు, ప్రపంచం మొత్తం ఐక్యతను కోరుకుంటుంది. సార్వత్రిక సంక్షేమంగా తన మిషన్ను ప్రకటించడానికి, దాదాపుగా తెలియని గ్రామంలో సాయిగా మారడానికి తన ఆగమనాన్ని చేసిన అతని కథను స్పృశిస్తూ, గవర్నర్ శ్రీ సత్య సాయి పేరు మీద ఉన్న మిషన్ను కొనియాడారు, ఇది శ్రీ సత్య సాయి ద్వారా మాత్రమే సాధ్యమైంది మరియు అతని దైవికమైనది. మిషన్. అతని పేరు మీద ప్రతిదీ చేయండి, ఫలితాన్ని లెక్కించకుండా, మరియు ప్రతి ఒక్కరూ తన ఇష్టానుసారం అర్హమైనది పొందుతారని తెలుసుకోవడం, దేవుడు.

అందరినీ ప్రేమించాలని, అందరికీ సేవ చేయాలని, అందరి శ్రేయస్సు కోసం ప్రార్థిస్తూ, అందరినీ ప్రేమించాలని, అందరికీ సేవ చేయాలని కోరుతూ, చాలా కాలం తర్వాత ప్రశాంతి నిలయంలో తాను చేరుకోగల గొప్ప సందర్భం మరియు అవకాశం ఇచ్చినందుకు ట్రస్టీలకు ధన్యవాదాలు తెలిపారు. అందరికీ సేవ చేస్తూ, అందరినీ విముక్తులను చేస్తూ, ఎదగడానికి ఇక్కడికి వచ్చాం, జీవితంలో ఏది అవసరమో అది మాత్రమే భగవంతుని నుండి వెతకాలి, అన్నీ తెలిసిన భగవంతుడు యోగ్యమైన మరియు అవసరమైన వాటిని ప్రసాదిస్తాడు అని స్పీకర్ భగవాన్ ఆశీస్సులు పొందారు.

సమాజం లోని ప్రతి ఒక్కరూ నైతిక విలువలను తెలుసుకుంటూ బాబా బోధనలు పాటించి సన్మార్గం లో పయనించాలని గవర్నర్ హితవు పలికారు.

వచ్చే ఏడాది సత్య సాయి బాబా 100 వ జన్మదిన వేడుకలలో భాగంగా శ్రీ సత్యసాయి దివ్యాంగ జనసేన కార్యక్రమం తన చేతుల మీదుగా నేడు ఈ పవిత్ర దినం ప్రారంభించడంఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

అంతకుముందు, గౌరవనీయమైన గవర్నర్ భౌతికంగా వికలాంగులకు సేవ చేయడానికి అంకితమైన దివ్యాంగజన్ సేవా ప్రాజెక్ట్ను ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో శ్రీ సత్యసాయి ట్రస్టు ప్రతినిదులు చక్రవర్తి, నాగానంద్, డా. మోహన్, రీవ్యూకో హీరా ,మేనేజింగ్ ట్రస్టీ ఆర్. జె. రత్నాకర్ మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ కు ఘన వీడ్కోలు

పుట్టపర్తి , జులై 20 : పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో రెండు రోజుల



పర్యటన నిమిత్తం విచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల కు పలువురు ఆదివారం మధ్యాహ్నం పుట్ట పర్తి ప్రశాంతి నిలయం శాంతి భవన్ వద్ద గవర్నర్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం రాత్రి బెంగళూరు నుంచి ప్రత్యేక కాన్వాయ్ లో పుట్టపర్తి ప్రశాంతి నిలయం శాంతి భవన్ అతిథి గృహానికి ఆయన చేరుకొని బస చేశారు. ఆదివారం ఉదయం శ్రీ సత్యసాయి సన్నిధిలో జరిగిన గురుపౌర్ణమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాల అనంతరం ప్రత్యేక కాన్వాయ్ ద్వారా గవర్నర్ దంపతులు బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు శాంతి భవన్ వద్ద జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.రత్న, ఎ. ఎస్. పి. విష్ణు పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, డి. ఎస్ పి వాసుదేవన్, ఏ. ఆర్ డి ఎస్ పి విజయ్ కుమార్, కదిరి డి ఎస్ పి శ్రీలత సత్య సాయి ట్రస్ట్ ప్రతినిధులు, తాసిల్దార్ వేణుగోపాల్ ప్రోటోకాల్ తహసిల్దార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ. సామాజిక ఆరోగ్య కేంద్రం లో. సెక్యూరిటీ సిబ్బంది ఉన్నట్టా లేనట్టా?

చోద్యం చూస్తున్న వైద్యాధికారి శివ కార్తీక్ రెడ్డి

గుంతకల్లు సూర్య వాస్తవం
గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్యకేంద్రానికి. వైద్యం కోసం ప్రతిరోజు వందలాది మంది ప్రజలు వస్తుంటారు వచ్చినవారు తమ వాహనాలు ఎక్కడ పెట్టుకోవాలో దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారని రోగులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ.ఆసుపత్రికి వెళ్ళే దారిలో. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ వస్తే దారి పొడుగున ఆపి ఉన్న ప్రైవేటు వాహనాలు




ఆటోలు అడ్డంగా ఉంటాయని దాని వలన ఆసుపత్రికి వచ్చే వారికి అంబులెన్స్ కు ఇబ్బందికర పరిస్థితు ఎదురవుతున్నాయని. ఇంత పెద్ద ఆసుపత్రిలో కనీసం సెక్యూరిటీసిబ్బంది కానీ అక్కడే దగ్గరలో ఉన్న పోలీసులు కానీ అడ్డంగా ఉన్న ప్రైవేటు వాహనాలను ఆటోలను తొలగించే ప్రయత్నం కూడా చేయడం లేదని అసలు సెక్యూరిటీ ఉన్నట్టా లేనట్టా అని రోగులు లబోదిబోమంటున్నారగతంలో ఆసుపత్రిలో ముగ్గురు సెక్యూరిటీ సిబ్బంది ఉండే వారని అప్పుడు ఇలాంటి సమస్య తలెత్తేది కాదని ఇప్పుడు మాత్రం ఆ సెక్యూరిటీ సిబ్బంది తూతూ మంత్రంగా పనిచేస్తూ పనిసమయాల్లో. బయట తిరుగుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇంత జరుగుతున్న.. ప్రభుత్వ వైద్యాధికారి శివ కార్తీక్ రెడ్డి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు కిందిస్థాయి ఉద్యోగస్తులపై చర్యలు తీసుకుంటే వారి బాగోతం బయటపెడతారని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు.. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారి సెక్యూరిటీ ఇబ్బందిగా ఉంటే చర్యలు తీసుకోవాలని లేకపోతే కొత్త వారికైనా అవకాశం కల్పించి రోగులు ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్‌శాఖ ఎస్ఈగా సంపత్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

అనంతపురం టౌన్,( సూర్య వాస్తవం):
విద్యుత్ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ఈ గా ఎట్టకేలకు కె. సంపత్ కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈఈ గా తిరుపతి కార్పొరేట్ ఆఫీస్ లో పని చేస్తున్న సంపత్ కుమార్ ఎస్ఈగా పదోన్నతి కల్పిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా ఎస్పీడీసీఎల్ ఎస్ఈగా



నియమించారు. ఈ మేరకు రెండ్రోజుల క్రితం ఉత్తర్వులు వెలువడిన విషయం తెలిసిందే. శనివారం ఉదయమే ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని తెలిసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యోగులు విద్యుత్శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సాంకేతిక సమస్య కారణంగా బాధ్యతల స్వీకరణ విషయంలో కాస్త గందరగోళం ఏర్పడిరది. చివరకు ఆదివారం మధ్యాహ్నం ఆయన ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చాలా కాలం పాటు పని చేసిన సంపత్ కుమార్ కు మంచిపేరు ఉంది. అందరితో స్నేహపూర్వకంగా ఉండడం.. పని చేసిన ప్రతి చోటా కింది స్థాయి సిబ్బందితోనూ ఎలాంటి వివాదాలు లేకుండా ఉండడం ఆయన పనితీరుకు నిదర్శనం. సంపత్ కుమార్ బాధ్యతలు స్వీకరించాక పెద్ద ఎత్తున ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.డిప్యూటీ ఈఈలు శ్రీనివాసులు, వివేకానంద స్వామి, రామకృష్ణ, ఏఏఓ గంగన్న, ఫోర్మన్ గంగన్న తదితరులు ఎస్ఈ సంపత్కు పుష్పగుచ్చాలు అందజేశారు. ఇదిలా ఉండగా గతంలో సంపత్కుమార్ కదిరి ఏఈ, ఏడీఈగా సుమారు 17 ఏళ్లు పని చేశారు. ఆ తర్వాత గుంతకల్లు, హిందూపురం ఏడీఈగా పని చేశారు. ఆ తర్వాత అనంతపురం ఆపరేషన్స్, ట్రాన్స్ ఫార్మర్స్ డీఈగా పని చేసిన అనుభవం ఉంది. ప్రజలు, రైతాంగానికి మెరుగైన సేవలను అందించమే తన లక్ష్యమని ఎస్ఈ సంపత్ తెలియజేశారు.

## జగన్ రోడ్డుమీదికి వస్తే టీడీపీకే నష్టం.. జాగ్రత్త!

అంబటి రాంబాబు హెచ్చరిక

టీడీపీ కూటమి ఇప్పుడిప్పుడే అధికారంలోకి వచ్చింది. కాబట్టి, అది కుదురుకోవడానికి కొంత సమయం ఇవ్వాలి. ఆ తర్వాత ప్రభుత్వం చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి. ఇప్పుడే వీధి పోరాటాలు చేయాల్సిన అవసరం లేదు అనే తాము అనుకున్నామని అంబటి రాంబాబు తెలిపారు. రెండు మూడు నెలల వరకు ఏమీ మాట్లాడకుండా ఉందామనే అనుకున్నామని చెప్పారు. కానీ, నెల రోజులకే పరిపాలనపై పోరాడే, పరిపాలనను ప్రశ్నించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. వాస్తవానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రోడ్డు మీదికి వస్తే నష్టపోయేది ప్రజలు కాదని.. తెలుగు దేశం పార్టీనే అని హెచ్చరించారు. అసలు జగన్మోహన్ రెడ్డిని రోడ్డు మీదికి తీసుకువచ్చిందే మీరని టీడీపీపై విమర్శలు సంధించారు. టీడీపీ ప్రభుత్వ పాలనలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని, ప్రజలందరూ ఈ మాటను విశ్వసిస్తున్నారని చెప్పారు. తల్లికి వందనం పథకంలో విధి విధానాలు రూపొందిస్తామని బుకాయిస్తున్నారని, ఏ విధి విధానాలు నిర్ణయిస్తారని ప్రశ్నించారు.టీడీపీ నెల రోజుల పాలన చూస్తేనే వారి ఐదేళ్ల పాలన ఎలా ఉంటుందో అర్థమైపోతుందని అంబటి చురకలంటించారు. ఈ పాలనలో రాజకీయ ప్రత్యర్థుల గొంతు నులిమే.. అక్రమ కేసులు బనాయించే పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ నేతలను హత్యలు చేయడం, వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం టీడీపీ పాలనలో విచ్చలవిడిగా జరుగుతున్నదని పేర్కొన్నారు. వైసీపీ నేతల మీద 307 సెక్షన్ కేసులు పెడుతున్నారని, పెద్దిరెడ్డి మీద అదే కేసు పెట్టారని చెప్పారు. ఐఏఎస్ ఆఫీసర్ల మీద కూడా అదే కేసు పెట్టారని, ప్రతి ఒక్కరిపైనా 307 కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వం చేస్తున్న పని అని విమర్శించారు.అవసరమైతే జైలులో ఉంటామని, చంద్రబాబు జైల్లో ఉన్నాడని, తమ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా జైల్లో ఉన్నారని అంబటి అన్నారు. పక్క రాష్ట్రంలో సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి కూడా జైలుకు వెళ్లారనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు.అయినా.. జగన్ ప్రజాదారణ తగ్గదని అంబటి అన్నారు. ఆయన అత్యధిక ప్రజాదారణ కలిగిన వ్యక్తి అని, అందుకే వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయని వివరించారు. అదే కూటమి మొత్తం కలిపి వచ్చింది 53 ఓట్ల శాతం అని వివరించారు. అందులో బీజేపీ, జనసేన ఓట్లను తీసేస్తే టీడీపీకి 30 శాతం ఓటు బ్యాంకు కూడా ఉండదని విశ్లేషించారు. జగన్మోహన్ రెడ్డి కోసం 40 శాతం మంది ప్రజలు ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నారని వివరించారు. తప్పకుండా మళ్లీ వైసీపీకి మంచి రోజులు వస్తాయని, చంద్రబాబు మాజీ ముఖ్యమంత్రి కాకతప్పదని అన్నారు. రెడ్ బుక్ పేరుతో చాలా మందిని భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. టీడీపీ పాలన ఎలా ఉన్నదంటే.. టీడీపీ నేతలు ఏం చేసినా పోలీసులు ఏమీ చేయలేరనే ఆలోచనలకు వచ్చారని విమర్శించారు.

## త్వరలోనే గుజరాత్ తరహాలో ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్

**కేసుల మాఫీ కోసమే మాజీ సీఎం ఢిల్లీ పర్యటన**
**మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆరోపణ**

గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసుల మాఫీ కోసమే ఢిల్లీ పర్యటనలు చేశారని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. ఇప్పుడు జగన్ ఢిల్లీ వెళ్ళినా.. గవర్నర్ ను కలిసినా ఎవరూ పట్టించుకోరు.. వినుకొండ పర్యటన, గవర్నర్ ని కలవడం రాజకీయ లబ్ధి కోసమే చేశారు.. జగన్ ఎన్ని నాటకాలు ఆడిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని మండిపడ్డారు. వినుకొండలో హత్య ఇద్దరి మధ్య వ్యక్తిగత కారణాలు తప్పా.. రాజకీయ అంశాలు లేవు.. గతంలో నిర్లక్ష్యానికి గురైన రాజధాని నిర్మాణాన్ని తిరిగి పున: ప్రారంభించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఆయన అనుచరులు బాగుపడటం తప్ప రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ జరగలేదు అని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. కాగా, గతంలో జగన్ అరాచక పాలన చూశామని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. మాచర్లలో తోట చంద్రయ్యను టీడీపీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని దారుణంగా చంపారు.. గత ప్రభుత్వంలో వైసీపీ అరాచకాలు తట్టుకోలేక చాలామంది ఆత్మహత్య చేసుకున్నారు.. ప్రస్తుతం రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబుని అసెంబ్లీలో ఎంత హేళనగా మాట్లాడారో అందరూ చూశారు.. ఆ రోజు జగన్మోహన్ రెడ్డి వారి నాయకులను కంట్రోల్ లో పెట్టి ఉంటే ఇలాంటి ఫలితాలు వచ్చేవి కాదు కదా అని మంత్రి అన్నారు. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులను తీసుకు రావడానికి జరుగుతున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా అనేక కబ్జాలు వైసీపీ ప్రభుత్వంలో జరిగాయి.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే పేరుతో అక్రమాలకు పాల్పడ్డారు.. ప్రస్తుతం ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేశాము.. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ని తీసుకొని వచ్చి కబ్జాలు చేసిన వారికి శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటాము.. గుజరాత్ ప్రభుత్వ తరహాలో ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలు చేస్తాం.. రాష్ట్రంలో కబ్జాలు లేకుండా చూస్తామని మంత్రి సత్యప్రసాద్ వెల్లడించారు.

## తైక్వాండో జిల్లాస్థాయి పోటీలలో మెరిసిన దువ్వూరు క్రీడాకారులు..!

దువ్వూరు, సూర్య వాస్తవం:

ప్రొద్దుటూరు పట్టణంలోని కె.యం. హెచ్ ఆడిటోరియం నందు శనివారం జరిగిన వైయస్ఆర్ కడప జిల్లా తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో దువ్వూరులోని శ్రీ షిరిడీ సాయి హైస్కూల్ ఆవరణంలో విన్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు ఏకంగా 16 మెడల్స్ సాధించి 3వ ఓవర్ అల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. గెలుపొందిన క్రీడా కారులను ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి,డాక్టర్ కాల్వ విజయ నాగేంద్ర,డాక్టర్ జనమిత




పతకాలను బహుకరించారని మాస్టర్ ఎం.సుధీర్ కుమార్ తెలిపారు . జిల్లా స్థాయి పోటీలలో 3 బంగారు పతకాలు,7 రజత పతకాలు, 6 కాంస్యపతకాలు సాధించారన్నారు.

బాలికల విభాగంలో కె.పి.వి చేతన, సి.శ్రావాణి, బంగారు పతకాలు పి. పరితశ్రీ, సి. కార్తీక, కె. లహరి లు రజత పతకాలుబాలుర విభాగంలో జె.విజయ్ కుమార్ బంగారు పతకం,వి. నవీన్ కుమార్, ఏ.భరధ్వాజ్, యం.శేషు నరసింహ, పి. రామ హేమంతలు రజత పతకాలు పి.సాయి గిరీష్,సి. గోవర్ధన్, పి. ఆయాన్, యం. కౌషిక్, పి. ఆర్నవ్,పి. ఆహిల్ లు కాంస్య పతకాలు గెలుపొందారు. విద్యార్థులు విజయం పట్ల కోచ్ లు బి. పవన్ కుమార్, యస్.నాగ రాజేష్ తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగాహో కలిసిన సయ్యద్ మెహతాజ్ బేగం..

రైల్వే కోడూరు సూర్య వాస్తవం,

హఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం. ఈ సందర్భంగా రైల్వే కోడూరులోహో





మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోని ముస్లింల సమస్యలు వక్ఫ్ బోర్డు, మైనారిటీ కార్పొరేషన్, విద్య, ఉపాధి, రాజకీయ అంశాల మీదహో నారా చంద్రబాబు నాయుడుకి నివేదిక అందజేశామని ఆయన సానుకూలంగా స్పందించినట్లు, ముస్లిం సమాజానికి రుణపడి ఉన్నామని ఎల్లప్పుడు మా సహాయ సహకారాలు ముస్లిం సమాజానికి ఉంటాయని ముస్లింల సమస్యలను తీర్చే విధంగా మా ప్రభుత్వం పని చేస్తుందని నారా చంద్రబాబునాయుడుహోచెప్పారని ఆమె పేర్కొన్నారు. అలాగే పార్టీ కోసం పార్టీ విజయం కోసం తాను పడిన శ్రమను కూడా వివరించానని ఆయన ఈవిషయం మీద స్పందించినట్లు, అలాగే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గౌరవించే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది అని పార్టీ కోసం పార్టీ జెండా మోసిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూహో ఆదుకుంటుందని ఆయన తెలిపారని ఆమె విలేకరులతో సమక్షంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ మెహతాజ్ బేగం తో పాటు పలువురు టిడిపిహోజనసేన బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## మరొక బీహార్‌లా ఆంధ్ర ప్రదేశ్

### మాజీ ఎమ్మెల్యే శీనువాసులు

రైల్వే కోడూరు...సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ లో 40 రోజుల్లోహోఅరాచకాలు బీహార్ లా తయారైందని మాజీ ఎమ్మెల్యేహోశీను వాసులు అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి 40 రోజుల్లో రాష్ట్రాన్ని హత్య రాజకీయాలతో అటుడికిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా పలువురు కూటమి నాయకులు సోషల్ మీడియా మాధ్యమాలలో మహిళలను కించపరుస్తూ పోస్టింగులు పెడుతున్నారని అది మంచి పద్ధతి కాదని ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఆయన హితవు పలికారు.రాష్ట్రంలో అభివృద్ధిని మరిచి, విద్యార్థులకు యూనిఫాం, తల్లికి వందనం అంటూ చెప్పుకొచ్చారు.ఇంతవరకు రోజులు గడుస్తున్నా, ఎప్పుడూ అమలు చేస్తారో తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారని,హదేశంలో మునుపెన్నడూ లేని విధంగా అధికారంలోకి వచ్చిన 40 రోజుల్లోనే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అదే కూటమి ప్రభుత్వమే అని ఆయన విమర్శించారు. ఉచిత ఇసుక అన్నారు, షరతులు వర్తిస్తాయిని అంటున్నారు. గత ప్రభుత్వంలో ఐదు యూనిట్లు 18000 ఉంటే నేడు 23000గా ఉందని ఆయన అన్నారు. సంక్షేమం అభివృద్ధిని గాలికి వదిలేసి వైసిపి నాయకుల కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చుతున్నారని, ఈ ధమనకాండ కు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు రామిరెడ్డి ధ్వజా రెడ్డి, సిహెచ్ రమేష్, భరత్, కరిముల్లా, రత్తయ్య, నాగరాజా, బండారు మల్లికార్జునహోహోవైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లక్ష్మీ ఎలైట్ పార్క్ అపార్ట్మెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన మైదుకూరు ఎమ్మెల్యే

మైదుకూరు సూర్య వాస్తవం

మైదుకూరులో లక్ష్మీ ఎలైట్ పార్క్ అపార్ట్మెంట్ బ్రోచల్ పుస్తకం ఘనంగా ఆవిష్కరణ భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ , మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి ఎలైట్ పార్క్, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచునూరు సుబ్బరాయుడు గారి ఆధ్వర్యంలో బ్రోచల్ విడుదల ఆహ్వానంలో భాగంగా కొత్త



అపార్ట్మెంట్ లక్ష్మి ఎలైట్ పార్క్ అపార్ట్మెంట్ బ్రోచల్ కార్యక్రమాన్ని మైదుకూరు లోని నంద్యాల రోడ్డు బైపాస్ లో ఉన్నటువంటి కె ఎస్ సి కళ్యాణ మండపం నందు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ ఎగ్జిక్యూట్ నెంబర్ భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, చైర్మన్ సెంట్రల్ బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సలహా మండలి, గవర్నమెంట్, భారత కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ సెంట్రల్ రేరా బోర్డు సభ్యులు వి. శ్రీనివాస నాయుడు, మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు కర్నాటి ఎల్లారెడ్డి, బిజెపి నాయకులు పనతాల సురేష్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మల్లెల శ్రావణ్ కుమార్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, ఆర్ శీను, ధనపాల జగన్ ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో పాల్గొని లక్ష్మీ అలైట్ పార్క్ అపార్ట్మెంట్ బ్రోచర్లను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ లక్ష్మి ఎలైట్ పార్క్ అపార్ట్మెంట్ అద్భుతంగా జరగాలని అన్ని రకాల హంగులతో సౌకర్యాలతో చట్టబద్ధమైన అనుమతులు పొంది అపార్ట్మెంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ప్రముఖ



పారిశ్రామికవేత్త బిజెపి నాయకుడు మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ మాచునూరు సుబ్బరాయుడు గారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాచనూరు సుబ్బరాయుడు గారి ఆధ్వర్యంలో వచ్చిన ముఖ్య అతిథులకు స్వాగతం పలికి పుష్పగుచ్చాల అందించి దుశల్వాతో ఘనంగా సన్మానించడం జరిగింది. పార్టీలకతీతంగా బంధుమిత్రులతో ఎన్డీఏ కూటమి సభ్యులు మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనపాల జగన్, దాసరి బాబు, ఆర్ శీను, ముడియం ప్రసాద్, రాకెట్ రఫీ, షరీఫ్, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, బిజెపి నాయకుడు బిపి. ప్రతాప్, రామకృష్ణ మరియు బిజెపి జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పందుల అరాచకాలకు కర్బూజీ పంట నష్టం

### లబోదిబో అంటున్న రైతులు



రైల్వే కోడూరు/ఓబులవారిపల్లె సూర్య వాస్తవం,

రైల్వే కోడూరు నియోజక వర్గం ఓబులవారిపల్లె మండలంలోని బాల్ రెడ్డిపల్లి పంచాయతీ ఇందిరా నగర్ కు చెందిన దమ్ము పార్వతమ్మ భర్త చిన్నయ్య ఐదు ఎకరాలు పంట పొలంలోహో కర్బూజి పంట చేతికి వచ్చే సమయంలో పంట పొలం పై అడవి పందులు దాడి చేసాయని లబో దిబో మంటున్న రైతులు, అలాగే ఇంకా ఐదెకరాల కర్బుజి పంట పొలమును దమ్ము వెంకటరమణ తండ్రి చిన్నయ్య, అనే రైతులు వారు ప్రతిరోజు అక్కడే ఉ ండి కాపలా కాస్తూ పంటను చేతికొచ్చే సమయంలో శనివారం రాత్రి తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో పంట పొలం నుండి ఇంటికి వెళ్ళగా ఆ సమయంలో పందులు గుంపులుగా వచ్చి పంట పొలం పై పడి కర్బూజి పంటను ధ్వంసంగా దాడి చేసి, పంటను సర్వ నాశనం చేసా యని వారి ఆవేదనను వ్యక్తం చేశారు.హోకర్బుజి పంట చేతికి వచ్చే సమయంలో ఉన్న కర్బుజీ కాయలనుహహోచెండాలముగా చీల్చిపడేసి వాటికి కావలసినంత తిని తీగలతో కూడా పీకి పడేశాయనిహో ఆ రైతులు వాపోతున్నారు.రైతులు ఇంటి వద్ద నుంచి పొలములోకిహోఉ దయానే వచ్చి చూసి ఏమి చేయాలో దిక్కు తోచక పరిస్థితిలో విలవిలా ఏడుస్తూ,బాధ పడుతూహో అక్కడే ఉండిపోయారు. అది చూసిన పక్క పొలాలు రైతులు ఏమి జరిగింది అంటూ వారి దగ్గరకు పోయి కర్బూజీ పంటను చూసి రైతుల గుండెలు బద్దలై పోయినాయని పక్క పొలాల రైతులు బాధాకరముతో విలవిల లాడి పోయారని అన్నారు.హోఇలాంటి పందుల దాడి నుండి పారిశ్రాధనా కారులు, సంబంధిత అధికారులు దాడులు జరగకుండా పంట పొలాల పైకి పందులు రాకుండా సంబంధిత అధికారులు అడవి పందులను అరికట్టే విధంగా చూడాలని ఆ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా నష్టపోయిన దమ్ము వెంకటరమణ దమ్ము పార్వతమ్మ రైతులను ప్రభుత్వం సంబంధిత అధికారులు ఆదుకోవాలని,హో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అధికారులు దృష్టి సారించాలని కోరారు.



## తెలుగు గంగ రిజర్వాయర్లో అడుగంటిన నీరు..!

### తీర ప్రాంతాల్లో అడుగంటిన భూగర్భ జలాలు ఆందోళనలో రైతాంగం

దువ్వూరు, సూర్య వాస్తవం :

మండల పరిధిలోని చల్లబసాయి పల్లె వద్ద గల తెలుగుగంగ రిజర్వాయర్ లో పూర్తిగా నీరు అడుగంటి పోయింది. డ్యామ్ లో పూర్తిగా నీరు లేకపోవడంతో రిజర్వాయర్ బోసిపోయింది. తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన ఎస్ ఆర్1 బాలయపల్లె ,నీలాపురం ,దాసరిపల్లె,తదితర గ్రామలలోని బోర్లలో నీరు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రిజర్వాయర్ లో పూర్తిగా నీటి మట్టం పడిపోవడంతో మండలంలోని సుమారు 15గ్రామాల్లో భూగర్భజలాలు పూర్తిగా తగ్గిపోయాయి. అలాగే తెలుగుగంగ రిజర్వాయర్



రిజర్వాయర్లో 2.3టీఎంసీల నీరు నిల్వ ఉంటుంది. అయితే గత ఏడాది వర్షాలు రాకపోవడంతో తెలుగు గంగ రిజర్వాయర్ కు ఎటువంటి నీటిని విడుదల చేయలేదు. దీంతో ఉన్న నీటని వాడుకుంటున్నారు. గత 3నెలలుగా రిజర్వాయర్ వద్ద గల గేట్ల వద్ద కూడ నీరు లేకపోవడంతో రిజర్వాయర్ ఎడారిని తలపిస్తోంది. గత 19 సంవత్సరాల నుండి నిండుకుండలా ఉన్న తెలుగుగంగ రిజర్వాయర్ ఈ ఏడాది మాత్రం అ దుగంటిపోయిందని చుట్టుపక్కల గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. తెలుగుగంగ రిజర్వాయర్ లో నీరు లేకపోవడంతో సమీప గ్రామాల్లో ఉన్న బోర్లల్లో కూడ నీటి మట్టం పూర్తిగా తగ్గిపోయింది. రామాపురం, కటికపల్లె,గడిపాడు,గొల్లపల్లె, చల్లబసాయపల్లె, మనేరాంపల్లె, చిన్నసింగనపల్లె, పెద్ద సింగన పల్లె, మదిరేపల్లె, నుండి, దువ్వూరు, చింతకుంట చెరువులకు నీరు విడుదల చేసేవారు. ఆ రెండు చెరువుల్లో కూడ ఎటువంటి నీరు లేదు. దీంతో భూగర్భజలాలు పూర్తిగా తగ్గిపోవడంతో సమీప గ్రామాల్లో రైతులు పొలాలు సాగు చేయాలంటే భయపడుతున్నారు. ఈ ఏడాదైనా సకాలంలో వర్షాలు వచ్చి శ్రీశైలం నుండి వెలుగోడు రిజర్వాయర్ ద్వారా నీరు వస్తే ఆ నీటిని తెలుగుగంగ రిజర్వాయర్ మళ్లించవచ్చు. వర్షాలు సకాలంలో రావాలని రైతులు దేవుని కోరుకుంటున్నారు. గత సంవత్సరంలో పూర్తిగా నష్టపోయామని, ఈ సంవత్సరమైనా డ్యామ్ కు నీళ్ల విడుదలవుతాయని,రెండు పంటలు సాగు చేసుకోవచ్చని రైతులు భావిస్తున్నారు. అయితే పరిస్థితులు ఎలా ఉంటాయో అని రైతులు దేవుని మీద భారం వేసి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.

## అంబరాన్ని అంటుతున్న టమోటా ధరలు, సామాన్యులు కొనలేని దుస్థితి

రైల్వే కోడూరు సూర్య వాస్తవం

రాష్ట్రంలో టమోటా ధరలు అంబరాన్ని అంటుతున్నాయని సామాన్యులకు అందుబాటులో లేనివిధంగా పెరిగిపోయాయి అని సామాన్య ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గల్లి నుంచి వెళ్లే దాకా 80 నుండి 100 వరకు టమోటా ధరలు పెరిగాయని సామాన్యులు కొనలేని విధంగా టమోటాలు ధరలు తిరిగిపోతున్నాయని రైల్వేకోడూరుకి చెందిన కొందరు సామాన్యుల అభిప్రాయం. ఏది ఏమైనప్పటికీ నిత్య అవసరాల సరుకుల నుండి కాయకూరలు ధరలు విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ధరలను నియంత్రించాలని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పెరిగిన ధరల దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు ధరల విషయంలో శ్రద్ధ కనబరచాలని కొందరి విశ్లేషకుల అభిప్రాయాన్ని వెలుబుచ్చుతున్నారు. టమోటాల ధరల విషయంలో మధ్య దళారులు ఒక డీల్ కుదుర్చుకొని అన్ని ప్రాంతాలలో ఒకే విధంగా ఒకే ధరలను సమకూర్చుతున్నారని అందువల్ల పేదలు ధనికులు అనే తేడా లేకుండా వ్యాపా రస్తులు విపరీతంగా డబ్బులు దండుకుంటున్నారని విమర్శలు అధికంగానే ఉ న్నాయి. ఈ ధరల నియంత్రణలో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా తీసుకురావాలని, అలాగే ధరలను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని రైల్వే కోడూరు స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



## గురు పౌర్ణమి సందర్భంగా రైల్వే కోడూరులో ప్రత్యేక పూజలు

రైల్వే కోడూరు సూర్య వాస్తవం:

రైల్వే కోడూరు పట్టణంలో ఆదివారం స్థానిక సాయిబాబా దేవాలయం నందు గురు పౌర్ణమి సందర్భంగా వేడుకల్లో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ముఖ్యంగా



స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినహోభక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చక్కటి ఏర్పాట్లు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ పూజల్లో పాల్గొని బాబా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రిహో చంద్రబాబునాయుడు పరిపాలన సుభిక్షంగా ఉండాలని మనసారా బాబాను వేడుకున్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి దినేష్ నాయుడు, చిగురుపాటి శంకర, రమణ, హరి, లోకేష్ తోపాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొని పంతగాని నరసింహ ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.

## పొదిలిలో స్వల్ప భూకంపం

సూర్యవాస్తవం-ప్రతినిధి:

పొదిలి పట్టణంలో ఆదివారం స్వల్పంగా భూమి కంపించింది. సుమారు రెండు సెకండ్ల పాటు భూమి ప్రకంపనలు కొనసాగాయి. రెండు సెకండ్ల పాటు భారీ శబ్దం రావడంతో గమనించిన స్థానికులు ఆందోళన చెందారు. భయంతో ఇళ్ల నుండి స్థానికులు పరుగులు తీసారు. స్వల్ప భూకంపం వలన పట్టణంలో ఎటువంటి ప్రమాదం సంభవించలేదని అధికారులు తెలిపారు. పొదిలి పట్టణంలో సరైన నీటి వనరులు లేక భూకంపాలు సంభవిస్తున్నాయని కొందరు నిపుణులు పేరొన్నారు..




## పెట్టుబడులు, పరిశ్రమలు అడ్డుకునేందుకు డ్రామా ఆడుతున్న జగన్ : కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి

మైదుకూరు సూర్య వాస్తవం

పెట్టుబడులు పరిశ్రమలు అడ్డుకునేందుకు డ్రామా ఆడుతున్న జగన్,కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి మునిశేఖర్ రెడ్డి చాపాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి శాసనసభలో ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు అని ఢిల్లీలో ధర్నా చేస్తా అనడం సిగ్గుచేటు. వినుకొండ సంఘటనపై జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతుంటే రాష్ట్ర ప్రజలు అయ్యా జగన్మోహన్ రెడ్డి గారు నీ ప్రభుత్వంలో ఒక దళితుడైన డాక్టర్ సుధాకర్ ను హింసించే తప్పుడు గాని ,నీ పార్టీ ఎమ్మెల్సీ ఒక డ్రైవర్ను హత్య చేసినప్పుడు గాని, నంద్యాలలో ఒక ముస్లిం మైనారిటీ కుటుంబానికి చెందిన అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకున్నప్పుడు గాని, నెల్లూరు జిల్లాలో బిజెపి మహిళపై కత్తిలతో దాడి చేసినప్పుడు గాని, ప్రకాశం జిల్లాలో బీసీకి చెందిన బాలుడు అమర్నాథ్ గౌడ్ హత్య చేసినప్పుడు కానీ పలనాడులో తెలుగుదేశం కార్యకర్త చంద్రయ్యను హత్య చేసినప్పుడు గాని ఎన్ఎస్జి సెక్యూరిటీ ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఇంటిపై దాడి చేసినప్పుడు గాని ఇటువంటి సంఘటన జరిగినప్పుడు నీవు సీఎం గా ఉండి రాష్ట్రంలో శాంతిభద్రతలు గుర్తుకు రాలేదా జగన్మోహన్ రెడ్డి గారు. ఏ రాష్ట్రంలోనైనా వ్యక్తిగత కక్షలతో గాని భూతగాదాలతో కానీ ఇతర విషయాలలోనైనా ప్రతి రాష్ట్రంలో కొట్లాటలు హత్యలు సహజంగా జరుగుతుంటాయి ఇటువంటి విషయాలను కూడా జగన్మోహన్ రెడ్డి వైసీపీ పార్టీకి చెందిన సానుభూతిపరులని చెప్పుకుంటూ రాష్ట్రంలో శాంతిభద్రతలు చీనించాయని ఆంధ్రప్రదేశ్కు ఉన్న మంచి పేరుని చెడిపేస్తున్నారు.

అయ్యా జగన్మోహన్ రెడ్డి 2014 నుంచి 2019 వరకు జరిగిన సంఘటనలపై పోలీస్ క్రైమ్ ఒక్కసారి పరిశీలించి నీవు సీఎంగా ఉన్నప్పుడు 2019 నుంచి 2024 వరకు శాంతిభద్రతలపై పోలీస్ క్రైమ్ పరిశీలించి వాస్తవాలు తెలుసుకో. నిన్ను ఆంధ్రప్రదేశ్ ప్రజలు తిరస్కరించారని ఉ ద్దేశంతో రాష్ట్రానికి పెట్టుబడులు పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా నీవు ఆడుతున్న నాటకమని ప్రజలు గమనిస్తున్నారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## వేగవంతంగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

కుప్పం జూలై 21 సూర్య వాస్తవం :
కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది.ఆ పార్టీ నేతలు కుప్పిగానిపల్లి గ్రామంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ నరేష్,



గుడుపల్లి మండల అధ్యక్షుడు అమీర్ అధ్యక్షతన ఆదివారం జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు మీడియాకు వెల్లడించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాండు, విన్నీ, చంద్రశేఖర్, శ్రీను, మణికంఠ శ్రావణ్ కుమార్, రావణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జంగిల్ క్లియరెన్స్ చేపట్టిన మున్సిపల్ సిబ్బంది

### స్వయంగా పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్

కుప్పం జూలై 21 సూర్య వాస్తవం
కుప్పం పట్టణంలో డివైడర్ లపై ఏర్పాటు చేసిన మొక్కలు ఏపుగా పెరిగి ప్రయాణికులు, వాహనచోదకులకు ఇబ్బంది కరంగా మారడం తో కుప్పం





మున్సిపల్ సిబ్బంది వాటిని ఆదివారం తొలగించే పనులు చేపట్టారు.ఈ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాసరావు స్వయంగా పర్యవేక్షించారు.గంగమ్మ గుడి వద్ద, నేతాజీ రోడ్డు, చిన్న కురబలపల్లి రోడ్డు వద్ద ఏపుగా పెరిగిన మొక్కలను కత్తిరించి జంగిల్ క్లియరెన్స్ చేయించారు.కుప్పం పట్టణం లో దుర్గంధ భరితంగా మారిన వీధులలోని చెత్తను ట్రాక్టర్ లలో డంపింగ్ యార్డ్ కు తరలించారు. కుప్పం పట్టణ ప్రధాన వీధులలో ఏర్పాటు చేసిన విధి దీపాలు మరమ్మతుకు గురైన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ వి. శ్రీనివాసరావు తెలిపారు. డివైడర్లపై ఎండిపోయిన మొక్కలను తీసివేసి వాటి స్థానంలో విభిన్న జాతుల మొక్కలను కడియం నుంచి తెప్పించి నాటిస్తామన్నారు. కుప్పం మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలోని మున్సిపాలిటీని నభూతో న భవిష్యత్ అన్న రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## నగరంలో పరిమళించిన జానపదుని పాట

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
స్థానిక లక్కిరెడ్డిపల్లి లోని జానపద కళాకారులైన చెప్పలి లక్ష్మీ దేవమ్మ మరియు హార్మోనిస్ట్ జిల్లెల్ల మహదేవ్ వారి బృందం కడప జిల్లా నుంచి ఆహా ఓటిటి ప్లాట్ ఫామ్ ఇండియన్ ఐడల్ సీజన్-3 లో పాల్గొని తమ




ప్రతిభను చాటారు.న్యాయ నిర్ణేతలైన ప్రముఖ సంగీత దర్శకులు తమన్ మరియు ప్రముఖ గాయని గీతా మాధురి వీరి జానపద పాటకు పరవశించిపోయారు.ఆ పరవశంలో ప్రముఖ సంగీత దర్శకులు తమన్ పవన్ కళ్యాణ్ ఓ.జి సినిమాకు అడ్వాన్స్ టోకెన్ లక్ష్మీ దేవమ్మ కు ఇచ్చారు.అంతేకాకుండా హార్మోనిస్టు మహాదేవ్ వాయించిన హార్మోనియం ప్లేకు పరవశించిన సంగీత దర్శకుడు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన కీబోర్డ్ ను అందజేస్తామన్నారు.వీరు మట్టిలో పుట్టిన మాణిక్యమని తమన్ కొనియాడారు. జానపద పాటలు మన సంగీతానికి మూలమన్నారు. అవి మనకు పునాది లాంటివి అని తమన్ అన్నారు. అనంతరం లక్ష్మీదేవమ్మ ను మరియు మహాదేవ ను సంగీత దర్శకులు తమన్ వారిను ఘనంగా సన్మానించారు.ఎక్కడో మారుమూల పల్లె ప్రాంతాల్లో పుట్టి పెరిగిన మేము హరికథలు,బుర్రకథలు, ఒగ్గు కథలు,వేమయ్య కథలు, భాగవతం, సాసవుల చిన్నమ్మ కథలు వింటూ పెరిగిన వాళ్ళం వాటిని జీవనాధారంగా చేసుకొని జీవనం సాగించడం జరుగుతుంది అన్నారు. కళమ్మ తల్లి దయవల్ల ఇప్పుడిప్పుడే సినిమా అవకాశాలు రావడం, బుల్లితెరపై అవకాశాలు రావటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాము అని లక్ష్మీ దేవమ్మ, హార్మోనిస్ట్ మహాదేవ్ హర్షం వ్యక్తం చేశారు.

## అమెరికాలో తెనాలికి చెందిన వైద్యురాలు మృతి

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వెటర్నరీ డాక్టర్ జెట్టి హారిక(25) మృతి చెందింది. ఆమె మృతితో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతదేహం కోసం భారత రాయబార కార్యాలయం వద్ద ఎదురుచూపులు చూస్తున్నారు. మంత్రి లోకేష్ స్పందించాలని, తమ కూతురు మృతదేహం భారత్‌కు త్వరగా వచ్చేలా చూడాలని విన్నవించుకుంటున్నారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన జెట్టి హారిక అమెరికాలోని ఓక్లహోమా స్టేట్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హారిక తండ్రి దేవాదాయ శాఖ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఆమె తల్లిదండ్రులు జెట్టి శ్రీనివాసరావు, నాగమణి. హారిక ఏడాదిన్నర క్రితం వెటర్నరీలో ఉన్నత చదువులు కోసం అమెరికా వెళ్ళింది.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో లక్కిరెడ్డిపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం
రాష్ట్ర రోడ్డు రవాణా, యువజన క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో లక్కిరెడ్డిపల్లి ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం సోములవాండ్ల పల్లెలో నాగసాయి శుభకార్యానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంను అభివృద్ధి బాటలో నడిపించేందుకు మంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ఏడాది కరువు వచ్చిందని వర్షాలు పడలేదని అరకొరగా సాగుచేసిన వేరుశనగ, వరి నారులు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని వెలుగల్లు ప్రాజెక్టు కుడికాలువ ద్వారా నీరును విడుదల చేయాలని లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని రైతుల కోరగా తన సోదరుడు రాంప్రసాద్ రెడ్డి కి అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత వెలుగల్లు ప్రాజెక్టు నీరు అందించే విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో గ్రామీణ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాలలో తాగునీరు, రోడ్ల పక్కా గృహాలు సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మదన్, శివారెడ్డి వెంకటకృష్ణ గణేష్ రెడ్డయ్య గంటా సుదర్శన్



బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు రోజులైన దొరకని ఎంపీడీవో ఆచూకీ.. ?

గత ఆరు రోజుల నుంచి ఎంపీడీవో వెంకటరమణ ఏమయ్యారు..? అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఆరు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్ళిన ఎంపీడీవో.. బోటింగ్ కాంట్రాక్టర్ 55 లక్షల రూపాయల బకాయి చెల్లించటం లేదని వెంకటరమణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఒత్తిడితో సూసైడ్ చేసుకుంటున్నట్టు కుటుంబ సభ్యులకు మెసెజ్ చేసిన ఎంపీడీవో.. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చగా మారిన ఎంపీడీవో మిస్సింగ్ వ్యవహారం.అయితే, ఎంపీడీవో వెంకటరమణ మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా ఏలూరు కాల్వలో దూకాడని మూడు రోజులు కాల్వలో పోలీసులు గాలించారు. కాల్వలో దూకితే ఇన్ని రోజులుగా మృతదేహం దొరకకుండా ఉండదని చెబుతున్న పోలీసులు.. అసలు కాల్వలో దూకాడా లేదా అనే కోణంలో రెండు రోజులుగా విచారిస్తున్నారు. ఆరు రోజులుగా ఎంపీడీవో మిస్సింగ్ కేసులో పురోగతి లేకపోవటంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీడీవో కాల్ డేటా, బ్యాంక్ లావాదేవీలపై పోలీసులు జల్లెడ పడుతున్నారు. వెంకట రమణ సన్నిహితులు, స్నేహితులను కూడా విచారిస్తున్నారు. ఎంపీడీవో మిస్సింగ్ కు ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అని కూడా లోతుగా పోలీసులు విచారణ చేస్తున్నారు.

## చింతకుంట దస్తగిరిని పరామర్శించిన రెడ్యం దంపతులు

### మెరుగైన వైద్య సేవలు అందించాలని డా. క్రాంతిని కోరిన రెడ్యం

ఖాజీపేట సూర్య వాస్తవం :
ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామానికి చెందిన చింతకుంట దస్తగిరి తీవ్ర అనారోగ్యం తో కడప నగరం లోని హొలీస్టిక్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్య%శీ% వెంకట సుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి లక్ష్మి ప్రసన్న




ఆదివారం సాయంత్రం దస్తగిరి ని పరామర్శించి జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. కుటుంబం సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. సంబంధించిన వైద్యులు డా. క్రాంతి తో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని రెడ్య%శీ% కోరగా, ఆపరేషన్ విజయవంతమైందని, దస్తగిరి కి ఎలాంటి ఇబ్బందులు కుండా చర్యలు తీసుకుంటానని రెడ్య%శీ%కు డా. క్రాంతి తెలిపారు




Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సినిమా CINEMA







## నాగచైతన్యకు అమ్మగా, ఫ్రెండ్‌గా, లవర్‌గా నటించిన ఏకైక హీరోయిన్

అక్కినేని అందగాడు నాగ చైత్యన వరుస లతో బిజీగా మారిపోయాడు. హిట్స్ , ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా లు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నాడు నాగ చైతన్య. చైతన్య కెరీర్‌లో మంచి హిట్స్ అందుకున్నాడు. కు తన నటనను మెరుగుపరుస్తూ దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం నాగ చైతన్య వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన లవ్ స్టోరీ తర్వాత సాలిడ్ హిట్ అందుకోలేకపోయాడు. అలాగే దూత అనే వెబ్ సిరీస్ లో కూడా నటించాడు చైతూ.. ప్రస్తుతం తండేల్ అనే చేస్తున్నాడు. ఈ కు చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో చందు , చైతూ కాంబినేషన్ లో ప్రేమమ్, సవ్యసాచి లు వచ్చాయి.ల తండేల్ మత్స్యకారుల జీవన నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఈ లో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుంది. ఈ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇదిలా ఉంటే నాగ చైతన్య తో ఓ హీరోయిన్ తల్లిగా, ఫ్రెండ్ గా, హీరోయిన్ గా నటించింది. ఆ అమ్మడు ఎవరో తెలుసా.? ల్లో ఇలా జరగడం చాలా కామన్. ఓ లో హీరో పక్క న హీరోయిన్ గా నటించిన అవారే ఆతర్వాత అదే హీరోకు వదినగానో..లేక తల్లిగానో నటించిన సందర్భాలు ఉన్నాయి. అలాగే ఇప్పుడు నాగ చైతన్య తో కూడా ఓ హీరోయిన్ తల్లిగా, ఫ్రెండ్ గా, లవర్ గా చేసింది. ఆమె లావణ్య త్రిపాఠి. ఈ బ్యూటీ కింగ్ నాగార్జున హీరోగా నటించిన సోగ్గాడే చిన్ని నాయన లో ఆయనకు భార్యగా నటించింది. ఆతర్వాత ఆ కు సీక్వెల్ గా వచ్చిన బంగార్రాజు లో నాగ్ కొడుకుగా నాగ చైత్యన నటించాడు. అలాగే మనం లో వీరిద్దరూ స్నేహితులుగా నటించడం జరిగింది. మనం లో ఆమె చిన్న పాత్రలో కనిపిస్తుంది. అలాగే ఈ ఇద్దరూ హీరో హీరోయిన్స్ గా యుద్ధం శరణం అనే లో చేశారు. ఇలా నాగ చైతన్యతో లావణ్య త్రిపాఠీ అమ్మగా, ఫ్రెండ్ గా, లవర్ గా నటించి మెప్పించింది.

## వెబ్ సీరిస్‌లపై దృష్టి పెట్టిన సమంత



ఒకప్పుడు వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద అలరించిన సమంత ఇప్పుడు ఓటీటీ వేదికగానూ సత్తా చాటుతున్నారు. ఇప్పటికే 'ఫ్యామిలీమెన్ 2'లో ఆమె నటనకు అందరూ ఫిదా అయ్యారు. ఇప్పుడు మరో సరికొత్త సిరీస్‌లోనూ సమంత నటించడానికి సిద్ధమయ్యారు. రాజ్ అండ్ డీకే సారథ్యంలో రూపొందబోయే పీరియాడిక్ ఫాంటసీ సిరీస్‌లో సమంత నటించబోతున్నారట. ఆదిత్య రాయ్‌కపూర్, వామికా గబ్బీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'తుంబాద్' వంటి మిస్టీరియస్ థ్రిల్లర్ తీసిన రాహి అనిల్ బార్వే దీనికి దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన వివరాలను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వెల్లడించనుంది. ఇప్పటివరకూ భారతీయ సినిమా తెరపై రాని సరికొత్త కథాంశంతో ఈ సిరీస్‌ను తీయబోతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. సిరీస్ చూస్తున్న ప్రేక్షకుడిని మరో సరికొత్త ఊహా ప్రపంచంలోకి తీసుకెళ్తుందట. మోసం, నమ్మకద్రోహం, ప్రేమ, త్యాగం ఇలా అన్ని అంశాలను మేళవించిన కథతో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. తొలుత దీన్ని సినిమాగా తీయాలనుకున్నా, తెరపై ఆవిష్కరించే అంశాలు ఎక్కువగా ఉండటంతో వెబ్‌సిరీస్‌గా మలిచారు. ఆదిత్యరాయ్ కపూర్‌కు ఇది రెండో వెబ్‌సిరీస్ ఆయన నటించిన 'ది నైట్ మేనేజర్' డిస్నీ?హాట్‌స్టార్ వేదికగా మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఇక సమంత రాజ్ డీకే దర్శకత్వంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో నటిస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకొంటోంది. వామి గబ్బీకి ఇది ఐదో వెబ్‌సిరీస్. రాజ్ అండ్ డీకేల విషయానికొస్తే నెట్‌ఫ్లిక్స్ కోసం వాళ్లు చేసిన 'గన్స్ అండ్ గులాబ్స్' పర్వాలేదనిపించింది. ప్రస్తుతం 'ఫ్యామిలీమెన్ 3' చేస్తున్నారు. ఇది అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.

## ఈ విషయం మీకు అర్ధమవుతుంది

టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. తెలుగు, తమిళం భాషలలో వరుస లతో బిజీగా ఉన్న కీర్తి.. ప్రస్తుతం హిందీలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటుంది. ప్రస్తుతం బీటౌన్ హీరో వరుణ్ ధావన్ సరసన ఓ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా రాఘుతాత మూవీ కాంట్రవర్సీపై స్పందించింది. కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ కు సుమన్ కుమార్ దర్శకత్వం వహించారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో కీర్తి సురేష్ ఒకరు. తెలుగు, తమిళం భాషలలో వరుస లతో బిజీగా ఉన్న కీర్తి.. ప్రస్తుతం హిందీలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటుంది. ప్రస్తుతం బీటౌన్ హీరో వరుణ్ ధావన్ సరసన ఓ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా రాఘుతాత మూవీ కాంట్రవర్సీపై స్పందించింది. కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ కు సుమన్ కుమార్ దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 15న ఈ విడుదల కానుంది. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఆడియో విడుదల కార్యక్రమంలో పాల్గొన్న కీర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రఘుతాత ను విభిన్నమైన కథతో తెరకెక్కించాం. ఒక మహిళ ఎదుర్కొనే సవాళ్ల గురించి మాత్రమే ఇందులో చూపించాం. మంచి సందేశాన్ని ఇవ్వాలనుకున్నాం. చూస్తే తప్పకుండా ఈ విషయం మీకు అర్థమవుతుంది. రాజకీయపరమైన వివాదాలు ఏమి లేవు ఇది కామెడీ అన్నారు.

## 'విశ్వంభర'లో హనుమాన్

చిరంజీవికి హనుమాన్ అంటే ఎంతిష్టమో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఆయన సినిమాల్లో హనుమంతుడికి సంబంధించిన రిఫరెన్సులు అక్కడక్కడ కనిపిస్తుంటాయి. 'జగదేక వీరుడు – అతిలోక సుందరి'లో హనుమాన్ పై ఓ పాటే ఉంది. ఇప్పుడు %–%విశ్వంభర%–%లోనూ హనుమంతుల వారి రిఫరెన్సులు ఉండబోతున్నాయి. అంతే కాదు.. హనుమాన్ పై ఓ పాట కూడా సెట్ చేశారు. ఈ పాట ఈ సినిమాకే ప్రత్యేక ఆకర్షణ కానుందని సమాచారం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. హనుమాన్ పై ఆయన ఓ అద్భుతమైన పాట కంపోజ్ చేశారని తెలుస్తోంది. ఈ పాటని త్వరలోనే విడుదల చేయబోతున్నారు. ఈ సినిమా కోసమే 40 అడుగుల ఎత్తులో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని సెట్లో ప్రతిష్టించారు. 'విశ్వంభర' కాన్సెప్ట్ టీజర్‌లోనూ ఆంజనేయుడి విగ్రహం కనిపిస్తుంది. కథలోనూ ఆ విగ్రహం ఓ కీలక పాత్ర పోషించబోతోంది. 'విశ్వంభర' ఓ సోషియో ఫాంటసీ సినిమా. ఈ సినిమా కోసం దర్శకుడు వశిష్ట ఓ కొత్త లోకాన్నే సృష్టించబోతున్నాడు. అందుకు సంబంధించిన విజువల్స్ అబ్బుర పర్చబోతున్నాయని టాక్. వీఎఫ్ఎక్స్‌కి ఎక్కువ ప్రాధాన్యం ఉన్న సినిమా ఇది. అందుకోసం 4 నెలలు కేటాయించబోతున్నారు. త్రిష కథానాయికగా నటిస్తోంది. 'నా సామి రంగ' ఫేమ్ ఆషికా రంగనాథ్ ఓ కీలక పాత్రలో కనిపించబోతోంది. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 2025 జనవరి 10న సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు.




Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# ఆటలు SPORTS




## కొత్త ప్రధాన కోచ్ గంభీర్‌పై హర్భజన్ సింగ్ వ్యంగ ప్రశ్నలు

రాబోయే శ్రీలంక టూర్‌లో మెన్ ఇన్ బ్లూ టీమ్‌లో స్పిన్నర్లు యుజ్వేంద్ర చాహల్ మరియు అభిషేక్ శర్మలను మినహాయించడంపై భారత మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ప్రశ్నలు లేవనెత్తాడు. కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని భారత జట్టు జులై 27 నుంచి శ్రీలంకలో మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (%దీజజ×%) గురువారం రెండు ఫార్మాట్‌ల కోసం జట్లను ప్రకటించింది. ప్రపంచ టీ20 ఫార్మాట నుంచి రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో కొత్త టీ20 కెప్టెన్ గా సూర్యకుమార్ యాదవ్‌ను నియమించింది. ఈ సందర్భంగా మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పై వ్యంగంగా ప్రశ్న సంధించాడు. "యుజ్వేంద్ర చాహల్, సంజూ శాంసన్, అభిషేక్ శర్మలు శ్రీలంక కోసం భారత జట్టులో ఎందుకు భాగం కాలేదో అర్థం చేసుకోవడం కష్టం" అని హర్భజన్ ఎక్స్ లో రాశాడు.టీ20 జట్టులో%ౌ% అభిషేక్ శర్మను తప్పించడం అతిపెద్ద చర్చనీయాంశంగా మారింది. అతను ఇటీవల జింబాబ్వేపై అరంగేట్రం చేసాడు. అతని రెండవ మ్యాచ్‌లో కూడా సెంచరీ సాధించాడు. వన్డే జట్టులోనూ చోటు దక్కలేదు. టీ20 ప్రపంచకప్‌లో భాగమైన చాహల్ కూడా శ్రీలంక పర్యటనకు దూరమయ్యాడు. మరోవైపు.. వికెట్ కీపర్–బ్యాట్స్‌మెన్ సంజు శాంసన్ 20 జట్టులో మాత్రమే పేరు పొందాడు. ప్రమాదం తరువాత టీ20 ప్రపంచ కప్‌లో భారత జట్టులోకి తిరిగి వచ్చిన రిషబ్ పంత్ కు టీ20 టీమ్ లో చోటుదక్కింది.

భారత టీ20, వన్డే జట్లు ఇవే..

%భారత టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ , రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ సిరాజ్.

భారత వన్డే జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్, శివమ్ దూబే, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సింగ్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్ , రియాన్ పరాగ్, అక్షర్ పటేల్, ఖలీల్ అహ్మద్, హర్షిత్ రాణా.



## సవాళ్లతో 'లంక' దాటనున్న సూర్య

శ్రీలంక పర్యటనకు వెళ్లే భారత జట్టును బీసీసీఐ ఇప్పటికే ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం టీమ్ ఇండియా మరికొద్ది రోజుల్లో లంకకు వెళ్లనుంది. టీ20 సిరీస్‌తో ఈ టూర్ ప్రారంభం కానుంది. కొత్త కెప్టెన్‌గా ఎంపికైన సూర్యకుమార్ యాదవ్‌కు ఈ పర్యటన చాలా కీలకం. టీ20 ప్రపంచకప్‌ను భారత్‌కు అందించిన రోహిత్ శర్మను భర్తీ చేయడం సూర్యకి అంత తేలికైన విషయం కాదు. దాంతో పాటు టీ20 కెప్టెన్సీ రేసులో ఉన్న ఇతర ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ జట్టును నడిపించాల్సిన గురుతర బాధ్యత సూర్యపై ఉంది. ఇంత జరిగినా, కెప్టెన్‌గా సూర్య తన లంక పర్యటనలో మూడు కఠినమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది. 33 ఏళ్ల సూర్యకుమార్‌కు పెద్ద టోర్నీల్లో జట్టుకు నాయకత్వం వహించిన అనుభవం లేకపోవడం కెప్టెన్‌గా సూర్యకు ఉన్న మొదటి సవాలు. సూర్య ఇప్పటి వరకు కేవలం 7 టీ20 మ్యాచ్‌లకు మాత్రమే కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇందులో ఐదు మ్యాచ్‌ల్లో విజయం సాధించాడు. సూర్య నాయకత్వంలో ఆ జట్టు ఆస్ట్రేలియాను స్వదేశంలో జరిగిన సిరీస్‌లో 4–1 తేడాతో ఓడించింది. దీని తర్వాత దక్షిణాఫ్రికా పర్యటనతో టీ20 సిరీస్‌ను 1–1తో సమం చేసింది. ప్రస్తుతం సూర్య నాయకుడిగా సక్సెస్ అయినప్పటికీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఏ మేరకు నిలబెట్టుకుంటాడో ఆరు నెలల్లో తేలిపోనుంది. రోహిత్ శర్మ స్థానాన్ని భర్తీ చేయడం సూర్యకి ఉన్న రెండో సవాలు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా చాకచక్యంతో పాటు డ్రెస్సింగ్ రూమ్‌లోని వాతావరణాన్ని ఆహ్లాదకరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం జట్టులో నాయకత్వానికి ఉవ్విళ్లూరుతున్న ఆటగాళ్ల మధ్య సూర్య జట్టును ఎలా నడిపిస్తాడన్నది పెద్ద ప్రశ్నగా మారింది.

మూడో ఛాలెంజ్ ఏంటంటే%ౌ% మిడిలార్డర్ బ్యాట్స్ మెన్‌గా జట్టును విజయపథంలో నడిపించే ముఖ్యమైన పనితోపాటు కెప్టెన్‌గా కూడా సూర్య జట్టును ముందుకు తీసుకెళ్లాలి. క్రీడాకారులందరి ఆటతీరును మెరుగుపరచడంతోపాటు తన ఆటతీరును మెరుగుపర్చాల్సిన గురుతర బాధ్యత సూర్యకుమార్‌పై ఉంది. సూర్య కెప్టెన్‌గా ఇప్పటి వరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో బ్యాట్స్‌మెన్‌గా మంచి ప్రదర్శన చేశాడు. ఈ 7 మ్యాచ్‌ల్లో సూర్య ఒక సెంచరీ, రెండు అర్ధసెంచరీలతో 42.85 సగటుతో మొత్తం 300 పరుగులు చేశాడు. పూర్తి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యాదవ్ ఇప్పుడు తన ఫామ్‌ను ఎలా కొనసాగిస్తాడో చూడాలి. ఇన్ని సవాళ్ల మధ్య సూర్య తన కెప్టెన్సీలో జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమైతే, అతడిని ఎప్పుడైనా కెప్టెన్సీ నుంచి తప్పించవచ్చని బీసీసీఐ పేర్కొంది. కనుక జట్టును విజయపథంలో నడిపించడంలో సూర్య సఫలమైతే, 2026లో జరిగే తదుపరి టీ20 ప్రపంచకప్ వరకు కెప్టెన్‌గా కొనసాగుతాడు. లేదంటే సూర్య తన నాయకత్వాన్ని మరొకరికి అందిచాల్సి ఉంటుంది.

## దివ్యాంగ చిన్నారికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన స్మృతి మంధాన

స్మృతీ మంధాన.. అటు ఆటతోనూ, ఇటు అందంతోనూ క్రికెట్ అభిమానుల కొల్లగొట్టిన ఈ టీమిండియా క్రికెటర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. మైదానంలో తన ధనాధన్ బ్యాటింగ్ తో మెరుపు ఇన్నింగ్స్ లు ఆడే స్మృతి మిథాలీ రాజ్ తర్వాత మహిళా క్రికెట్ కు మరింత వన్నె తెచ్చింది. తన సొగసైన బ్యాటింగ్ తో భారత మహిళా జట్టుకు ఎన్నో అద్భుతమైన విజయాలను అందించింది. ఇక లేడీ విరాట్ కోహ్లీగా గుర్తింపు పొందిన ఆమె ఉమెన్స్ ఐపీఎల్ 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును విజేతగా నిలిపింది. ప్రస్తుతం ఆటతోనే కాకుండా అందంతోనూ అభిమానుల నీరాజనాలు అందుకుంటోన్న స్మృతీ మంధాన తాజాగా తన మనసూ అందమైనదేనంటూ నిరూపించుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆసియా కప్ టోర్నీలో భాగంగా ప్రస్తుతం భారత మహిళా క్రికెట్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తోంది. ప్రారంభ మ్యాచ్ లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ ను చిత్తు చేసింది. కాగా ఈ మ్యాచ్ సందర్భంగా ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. అదేంటంటే.. పాక్ తో మ్యాచ్ కంటే ముందు టీమిండియా డ్యాషింగ్ క్రికెటర్ స్మృతిని కలిసేందుకు ఒక దివ్యాంగ చిన్నారి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న స్మృతి వెంటనే వెళ్లి ఆ చిన్నారిని కలిసింది. ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని మాట్లాడింది. ఆ సమయంలో ఆ చిన్నారి ఫ్యాన్‌కు ఏం కావాలో తెలుసుకున్న స్మృతి.. మ్యాచ్ తర్వాత మళ్లీ ఆ చిన్నారి ఫ్యాన్‌ను కలిసింది. ఓ సూపర్ గిఫ్ట్‌తో తన అభిమాని కళ్లల్లో ఆనందాన్ని నింపింది. ఇంతకీ ఆ దివ్యాంగ చిన్నారికి స్మృతి మంధాన ఏం గిఫ్ట్ ఇచ్చిందో తెలుసా? ఓ స్మార్ట్ ఫోన్. ఆ ఫోన్ అందుకున్న చిన్నారి సంతోషంతో చిరునవ్వులు చిందించింది. తన అభిమాన క్రికెటర్ స్వయంగా ఫోన్ కొని తన చేతుల మీదుగా అందజేయడంతో ఆ చిన్నారి ఆనందానికి అవధుల్లేవు. కాగా స్మార్ట్ ఫోన్ గిఫ్ట్ ఇచ్చిన తర్వాత.. చిన్నారితో కలిసి సరదాగా ఫొటోలు దిగింది స్మృతి మంధాన. కాగా మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా విజయం సాధించి ఆసియా కప్ లో బోణి కొట్టింది.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).